/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | సోమవారం • 20-3-2023 • సంపుటి:7 • సంచిక:75 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

ఫాల్గుణమాసం, సోమవారం, తిథి: చతుర్దశి, ఉ.4.55 నుంచి రేపు ఉ.1.47 వరకు, నక్షత్రం: శతభిష, సా.7.39 వరకు, వర్జ్యం: ఉ.1.28-2.55 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.59-మ.12.47 వరకు, రాహుకాలం: ఉ.7.54-9.24 వరకు

## పంజాబ్‌లో హైఅలర్ట్..

### అమృత్‌పాల్ కోసం ముమ్మర గాలింపు



చండీగఢ్, మార్చి 19: ఖలిస్థానీ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' సంస్థ నేత అమృత్‌పాల్ సింగ్ పరారీలో ఉన్నట్లు పంజాబ్ పోలీసులు అధికారికంగా ప్రకటించారు. అతణ్ని పట్టుకునేందుకు భారీ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపారు. అమృత్‌పాల్‌ను అరెస్ట్ చేసే వరకు గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మొత్తం పంజాబ్ వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. రహదారులపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలపై ..మిగతా 2లో




2

## ఇమ్రాన్ ఖాన్‌కు బిగుస్తున్న ఉచ్చు..

పాక్ మాజీ ప్రధానిపై ఉగ్రవాద కేసు

## దేశంలో అమృత కాలం కాదు, ఆపద కాలం నడుస్తోంది



కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్

న్యూఢిల్లీ, మార్చి 19: నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమున్నదని ఆయన ప్రశ్నించారు. స్నేహితుడిని కాపాడుకోవడానికి మోదీ సర్కారు ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మినహా 16 విపక్షాలు అదానీ అంశంలో విచారణకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నాయని, అయితే ఈ ..మిగతా 2లో

# మీ పిల్లల చదువు బాధ్యత నాదే..



వివరాలు 2

- తలరాతలు మార్చే శక్తి చదువుకే ఉంది
- పేదరికం చదువుకు అడ్డుకాకూడదు
- గత ప్రభుత్వంలో ఫీజులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు
- మొమొచ్చాక నూర శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం
- కార్పొరేట్ స్కూళ్లతో ప్రభుత్వ బడులు పోటీపడేలా చేస్తా
- రెండేళ్ళ సమయం ఇవ్వండి చాలు
- పొత్తుల కోసం ప్రతిపక్షాలన్నీ కలుస్తున్నాయి
- ఎందుకు ఈ తోడేళ్ళన్నీ ఏకమవుతున్నాయి
- మేం మంచి చేయకపోతే వారు కలుస్తారా..?


సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి



## దేశంలో పెరిగిన విద్యుత్ వినియోగం..

న్యూఢిల్లీ, మార్చి 19: భారత దేశంలో విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతోంది. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది విద్యుత్ వినియోగం పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఫిబ్రవరిలో భారతదేశ విద్యుత్ వినియోగం 10 శాతం పెరిగి 1375.57 బిలియన్ యూనిట్లకు చేరుకుంది. 2021-22లో సరఫరా అయిన విద్యుత్‌ను ఇప్పటికే అధిగమించాం. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 1245.54 బిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. తాజాగా ఈ ఏడాది దాన్ని మించిన విద్యుత్ వినియోగం జరిగింది. ముఖ్యంగా వేసవిలో అధిక విద్యుత్ డిమాండ్ ఉండనుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రానున్న నెలల్లో విద్యుత్ వినియోగం రెండంకెలకు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ ఈ ఏడాది ఏప్రిల్‌లో దేశంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తోంది. 229 గిగావాట్స్ విద్యుత్ వినియోగం ఉండే అవకాశం ఉంది. గతేడాది ఇదే నెలలో నమోదైన 215.88 గిగావాట్స్ కన్నా ఈ ఏడాది ఎక్కువగా ఉండనుంది. విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. విద్యుత్ కోతలు, లోడ్ షెడ్డింగ్స్ వెళ్లవద్దని రాష్ట్రాలను కోరింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారితంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లన్నీ ..మిగతా 2లో

## అదానీ గ్రూప్ కీలక నిర్ణయం..



ముంద్రా పెట్రోకెమ్ ప్రాజెక్టు పనులు నిలిపివేత!

న్యూఢిల్లీ, మార్చి 19: హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అదానీ గ్రూప్‌ను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. కొన్ని రంగాల్లో కొత్త ప్రాజెక్టులేమీ చేపట్టబోమని ప్రకటించిన ఈ గ్రూప్.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. గుజరాత్‌లోని ముంద్రాలో చేపట్టిన రూ.34,900 కోట్ల విలువ చేసే పెట్రో కెమికల్ ప్రాజెక్టు పనులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ముంద్రా పెట్రోకెమ్ లిమిటెడ్ అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2021లో ప్రకటించింది... ..మిగతా 2లో

## వైసీపీ ధర్మ యుద్ధమే చేస్తుంది



2019లో దారుణమయిన ఓటమిని మర్చిపోయారా?

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): చంద్రబాబు మాటలు ఆశ్చర్యం, నవ్వు వేస్తున్నాయన్నారు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. సాధారణ ఎన్నికల్లో గెలిచినంత ఆత్రుత చంద్రబాబులో కనిపించింది. మూడు ఎమ్మెల్సీల్లో గెలిచి మాపై వ్యాఖ్యలు చేయటం ఆశ్చర్యంగా ఉంది. 2019లో మిమ్మల్ని ప్రజలు తుక్కు తుక్కుగా తొక్కారుగా. ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అడ్రస్ లేకుండా ఓడిపోయిన పరిస్థితి గురించి ఏం చెబుతారు? చంద్రబాబు వ్యాఖ్యలు పిట్టల దొర, కమెడియన్ మాట్లాడినట్లు ఉంది. నిజంగా చంద్రబాబుకు దమ్ము ధైర్యం ఉంటే 175 స్థానాల్లో పోటీ ..మిగతా 2లో

## రాష్ట్రం ఏం నష్టపోయిందో ప్రజలు గమనించారు..




2

- చైతన్యం, బాధ్యతతో వచ్చి ఓట్లేశారు
- జగన్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదు
- ఉగాది పంచాంగాన్ని ప్రజలు రెండ్రోజుల ముందే చెప్పారు
- రాంగోపాల్ రెడ్డి ప్రజావిజయం

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ క్లీన్‌స్వీప్

## మేరియుపోల్‌లో పుతిన్ పర్యటన..



కీవ్, మార్చి 19: సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్‌పై దురాక్రమణ మొదలుపెట్టిన రష్యా.. అనేక నగరాల్లో విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తీర ప్రాంతమైన మేరియుపోల్‌నూ పూర్తిగా నాశనం చేసింది. మరుభూమిగా మారిన ఆ నగరంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆకస్మిక పర్యటన చేశారు. ఉక్రెయిన్ సంక్షోభం ముగిసిన తర్వాత ఆక్రమిత భూభాగాల్లో పుతిన్ పర్యటించడం ఇదే తొలిసారి. ఉక్రెయిన్ భూభాగాలపై రష్యా క్షిపణి దాడులు చేస్తోన్న సమయంలోనే పుతిన్ మేరియుపోల్‌కు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. మేరియుపోల్‌కు ..మిగతా 2లో

## చంద్రబాబు దోపిడీ దొంగ.. శిక్ష తప్పదు



అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై మంత్రులు స్పందిస్తున్నారు. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై మండిపడ్డారు మంత్రి బొత్స. మీడియా, మీడియా సృష్టి గురించి మాట్లాడాలి. వోక్స్ వ్యాగన్ కంపెనీలో సుమారు 10 కోట్లు ఒక వ్యక్తికి నమ్మి ఇచ్చాం. అప్పుడు నా మీద ఒక పత్రిక ఎలా రాసిందో, ఎంత క్షోభించానో నాకే తెలుసు అన్నారు మంత్రి బొత్స సత్యనారాయణ. అప్పుడు మేమే స్వయంగా సీబీఐ విచారణ కోరాం. స్కిల్ డెవలప్మెంట్ స్కాం ఉన్నా ఎందుకు చంద్రబాబు ప్రభుత్వం విచారణకు ఆదేశించలేదు... ..మిగతా 2లో

## ఏపీ భవిష్యత్తుకు పట్టభద్రులు మార్గదర్శకులు



- అధికారం తలకెక్కిన వైకాపా నేతలకు కనువిప్పు కలిగించారు
- ఈ ఫలితాలు ప్రజల ఆలోచనా ధోరణికి నిదర్శనం
- పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి : జనసేన అధినేత పవన్‌కల్యాణ్

అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తేటతెల్లం చేశాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మార్గదర్శకులు పట్టభద్రులు అన్న పవన్.. ఈ ఫలితాలు వైకాపా ప్రభుత్వానికి హెచ్చరికలుగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "అధికారం తలకెక్కిన వైకాపా నేతలకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా కనువిప్పు కలిగించారు. సందిగ్ధంలో ఉన్న వారికి ఈ ఎన్నిక ద్వారా ..మిగతా 2లో



## అవి స్మార్ట్ మీటర్లు కాదు.. డిజిటల్ మీటర్లు..

- రైతుల అనుమతితోనే వ్యవసాయ మోటార్లకు మీటర్లు
- టీడీపీ, కమ్యూనిస్టులు రైతులను రెచ్చగొడుతున్నారు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

అసెంబ్లీలో వ్యవసాయ మీటర్లపై చర్చ

2



## ఒకరోజు పాటు 11 మంది టీడీపీ సభ్యుల సస్పెన్షన్..

- పెరిగిన విద్యుత్ చార్జీలపై టీడీపీ వాయిదా తీర్మానం కోరింది
- సభ వాయిదాకు ముందే వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన స్పీకర్

2


### మంచిమాట

మీ ఆలోచనలు ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉండాలి. ఎందుకంటే మీ ఆలోచనలు మీ మాటల్లో ప్రతిబింబిస్తాయి.

శుభోదయం

# కోస్తాలో విస్తారంగా వర్షాలు

విశాఖపట్నం, మార్చి 19 (మనం న్యూస్): జార్ఖండ్ నుంచి ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా కర్ణాటక వరకు, రాజస్థాన్ నుంచి మధ్యప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ మీదుగా బంగాళాఖాతం వరకు... వేర్వేరుగా ద్రోణులు విస్తరించాయి. దీంతో బంగాళాఖాతం నుంచి వచ్చే తేమగాలులు, ఉత్తరాది నుంచి పొడిగాలులు వీస్తున్నాయి. ఈ రెండింటి కలయికతో వాతావరణ అనిశ్చితి నెలకొని రాష్ట్రంలో అనేకచోట్ల క్యుములోనింబస్ మేఘాలు ఆవరించాయి. పలుచోట్ల ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురిశాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. గాలుల తీవ్రతకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాలో అనేకచోట్ల, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మేఘాలు, వర్షాల కారణంగా ఆదివారం రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం ..మిగతా 2లో



## ఇమ్రాన్ ఖాన్‌కు బిగుస్తున్న ఉచ్చు..

ఇస్లామాబాద్, మార్చి 19: పాకిస్తాన్ మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ(పీటీఐ) చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌కు ఉచ్చుబిగుస్తోంది. ఇప్పటికే పలు కేసుల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌పై తాజాగా పోలీసులు తీవ్ర వాద కేసు నమోదు చేశారు. అవినీతి కేసులో కోర్టు విచారణకు ముందు ఇస్లామాబాద్లోని జ్యుడిషియల్ కాంప్లెక్స్ వెలుపల విధ్వంసానికి పాల్పడడం, భద్రతా సిబ్బందిపై దాడి చేయడం, శాంతి భద్రతలకు భంగం కలిగించినందుకు ఇమ్రాన్ ఖాన్ తో పాటు మరికొంత మందిపై పాకిస్తాన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. తోషాఖానా కేసులో విచారణకు హాజరయ్యేందుకు ఇమ్రాన్ ఖాన్ లాహోర్ నుంచి ఇస్లామాబాద్ వెళ్లారు. ఈ సమయంలో ఇస్లామాబాద్ కోర్టు వెలుపల ఘర్షణ చెలరేగింది. పీటీఐ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. దీంట్లో 25 మందికి పైగా భద్రతా సిబ్బంది గాయపడ్డారు. మొత్తంగా 17 మంది పీటీఐ నేతలపై ఇస్లామాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. జ్యుడిషియల్ కాంప్లెక్స్ ధ్వంసం చేయడం, రాళ్లు రువ్వడం వంటి కేసుల్లో వీరందరిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో రెండు పోలీస్ వాహనాలు ధ్వంసం కావడంతో పాటు 7 బైకులు దగ్ధం అయ్యాయి. శనివారం విచారణకు ఇమ్రాన్ ఖాన్ ఇస్లామాబాద్ వెళ్లగానే, 10,000 మంది పోలీసులు లాహోర్ జమాన్ పార్క్ ఇమ్రాన్ ఖాన్ నివాసాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో ఇమ్రాన్ ఇంటి నుంచి తుపాకులు, పెట్రోల్ బాంబులను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు, పాక్ రేంజర్లు విఫలయత్నం చేశారు. భారీగా ఇమ్రాన్ మద్దతుదారులు పోలీసులను ప్రతిఘటించారు. దీంతో జమాన్ పార్క్ రణరంగంగా మారింది. చివరకు లాహోర్ కోర్టు ఆదేశాలతో అరెస్టును వాయిదావేయాల్సి వచ్చింది. దేశప్రధానిగా ఉన్న సమయంలో ఇమ్రాన్ ఖాన్ కు వచ్చిన బహుమతులను అమ్ముకున్నాడన్నదే 'తోషాఖానా' కేసు. ఈ కేసులో ఆయన విచారణ ఎదుర్కొంటున్నారు.

## పంజాబ్‌లో హైఅలర్ట్..

(మొదటిపేజీ తరువాయి)

ఆంక్షలు విధించారు. అమృత్‌పాల్ నిన్న చిక్కినట్టే చిక్కి తప్పించుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో తన అనుచరులతో కలిసి అమృత్ పాల్ మోటార్ సైకిల్‌పై పారిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను ఎక్కడ ఉన్నాడో కచ్చితమైన సమాచారం లేదని పోలీసులు తెలిపారు. అయితే, అనుమానం ఉన్న అన్ని ప్రదేశాల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు అమృత్ పాల్ అనుచరుల్లో 78 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో అతని ఆర్థిక వ్యవహారాలను చూసుకునే దల్జీత్ సింగ్ కూడా ఉన్నాడు. అతణ్ని పోలీసులు హరియాణాలోని గురుగ్రామ్లో అరెస్టు చేశారు. అలాగే అమృత్‌పాల్‌కు అంగరక్షకులుగా ఉన్న మరో ఏడుగురిని కూడా పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం యావత్ పంజాబ్ పోలీసు పహారాలో ఉంది. ప్రజలు సంయమనం పాటించాలని.. ఎలాంటి తప్పుడు సమాచారాన్ని షేర్ చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అమృత్‌పాల్‌కు అత్యంత సన్నిహితుడైన లవ్‌ప్రీత్ సింగ్ అలియాస్ తూఫాన్ సింగ్‌ను ఇటీవల పంజాబ్ పోలీసులు ఓ కిడ్నాప్ కేసులో అరెస్టు చేశారు. దాన్ని వ్యతిరేకిస్తూ అమృత్‌పాల్ పిలుపు మేరకు ఫిబ్రవరి 24న పెద్ద సంఖ్యలో యువత అమృత్‌సర్ జిల్లాలోని అజ్నాలా పోలీస్‌స్టేషన్‌పై దాడికి దిగింది. సిక్కుల పవిత్ర గ్రంధాన్ని అడ్డం పెట్టుకొని అమృత్‌పాల్, నిరసనకారులు బీభత్సం సృష్టించడంతో పోలీసులు మరో దారిలేక లవ్‌ప్రీత్‌ను విడిచిపెట్టాల్సి వచ్చింది. అల్లర్లు జరిగేలా యువతను రెచ్చగొట్టాడన్న ఆరోపణలతో అమృత్‌పాల్‌పై కేసు నమోదైంది. శనివారం జలంధర్‌లోని షాకోట్‌కు అతడు వస్తున్నట్లు సమాచారం అందింది. ప్రణాళిక ప్రకారం అమృత్‌పాల్, అతడి అనుచరులను అరెస్ట్ చేసేందుకు జలంధర్, మోగా పోలీసుల బృందం సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టింది. అరెస్టు చేసేందుకు పోలీసులు వస్తున్నారని తెలియగానే అమృత్పాల్ పారిపోయాడు.

## దేశంలో అమృత కాలం కాదు, ఆపద కాలం నడుస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

అంశం నుంచి విపక్షాల దృష్టి మళ్లించేందుకు అధికారపక్షం అకస్మాత్తుగా రాహుల్గాంధీ లండన్ ప్రసంగాన్ని ముందుకు తీసుకొచ్చిందని జైరాం రమేశ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని, రాహుల్గాంధీని అప్రతిష్ఠపాలు చేయాలన్న దురుద్దేశంతో కేంద్రం ఈ ఎత్తుగడ వేసిందని మండిపడ్డారు. పార్లమెంటు తమ వాదనలను ప్రభుత్వం ఖాతరు చేయడంలేదని జైరాం ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్నది అమృత కాలం కాదని, ఆపద కాలమని వ్యాఖ్యానించారు. అంతా నియంతృత్వం రాజ్యమేలుతోందని ఫైరయ్యారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, సహకరించాల్సిన బాధ్యత విపక్షాలదని, కానీ బీజేపీ సర్కారు ఉభయసభల్లో విపక్షాలను నోరు తెరువనివ్వడం లేదని ఆరోపించారు. సభలు సజావుగా సాగడం ప్రభుత్వానికే ఇష్టం లేదని ఎద్దేవా చేశారు.

## అదానీ గ్రూప్ కీలక నిర్ణయం..

(మొదటిపేజీ తరువాయి)

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌కు చెందిన స్థలంలో దీన్ని నెలకొల్పనున్నట్లు తెలిపింది. బొగ్గు నుంచి పీవీసీ వరకు ఉత్పత్తి చేసేలా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత కంపెనీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు నమోదిత సంస్థల మార్కెట్ విలువ 140 బిలియన్ డాలర్ల వరకు ఆవిరైంది. దీంతో ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని చూరగొనడం కోసం అదానీ గ్రూప్ పలు కీలక చర్యలకు ఉపక్రమించింది. షేర్లను తనఖా పెట్టి తెచ్చిన రుణాలను తిరిగి చెల్లించేసింది. అప్పులు భారీగా ఉన్నాయనే ఆరోపణలను తుడిచిపెట్టడం కోసం కొత్త ప్రాజెక్టులను చేపట్టడం నిలిపివేసింది. అందులో భాగంగానే తాజాగా ముంద్రా ప్రాజెక్టును పక్కన పెట్టింది. ప్రాజెక్టుకు వనరులను సమకూరుస్తున్న విక్రేతలు, సరఫరాదారులు వెంటనే అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలని అదానీ గ్రూప్ వారికి సమాచారం అందజేసింది. అనూహ్య ఘటన వల్ల కొన్ని ప్రాజెక్టులను పునఃసమీక్షించాల్సి వస్తున్నట్లు స్పష్టం చేసింది. భవిష్యత్ నగదు లభ్యత, ఆర్థిక వనరుల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

## మేరియుపోల్‌లో పుతిన్ పర్యటన..

(మొదటిపేజీ తరువాయి)

హెలికాప్టర్‌లో వెళ్లిన పుతిన్.. నగరంలోని చాలా ప్రాంతాల్లో పర్యటించినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. అంతేకాకుండా అక్కడక్కడ ఆగుతూ స్థానికులతో మాట్లాడినట్లు తెలిపింది. ఉక్రెయ్పై భీకర దాడులు మొదలుపెట్టిన తర్వాత తొలిసారి యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో పుతిన్ పర్యటించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ గతంలో ఆక్రమించుకున్న క్రిమియాలో ఇటీవల ఆకస్మిక పర్యటన చేశారు. రష్యాలో ఈ ప్రాంతం విలీనమై తొమ్మిదేళ్లయిన సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన ఒక బాలల కేంద్రాన్ని సందర్శించారు. మరోవైపు ఉక్రెయిన్లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించారంటూ పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ఆయనకు అరెస్టు వారెంటు జారీ చేసింది. అయితే భద్రతా కారణాలరీత్యా క్రిమియాను తమ ఆధీనంలో ఉంచుకోవడం అనివార్యమని పుతిన్ చెబుతున్నారు.




# మీ పిల్లల చదువు బాధ్యత నాదే..

తిరువూరు, మార్చి 19 (మనం న్యూస్): ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి నాలుగో విడుత జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో జగన్ పాల్గొని బటన్ నొక్కి 9.86 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.698.68 కోట్లు జమ చేశారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు, తలరాతలు మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని జగన్ అన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని, పేదరికం వల్ల చదువులు ఆపేసే పరిస్థితి రాకూడదని విద్యా దీవెన ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు జగన్ చెప్పారు. గత ప్రభుత్వంలో ఫీజులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు చూశామని, అరకొరగా ఫీజురీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడా లంచాలు లేకుండా, వివక్ష లేకుండా, బకాయిలు లేకుండా నూరుశాతం ఫీజురీయింబర్స్‌మెంట్ అందిస్తున్నామని జగన్ తెలిపారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చంద్రబాబు హయాంలో ఎగ్గొట్టిన బకాయిలనుసైతం వైసీపీ అధికారంలోకి వచ్చాక చెల్లించామని జగన్ అన్నారు. 6వ తరగతి నుంచి ప్రతీ క్లాస్ కూడా డిజిటలైజ్ అవుతుందని, ఒక్కసారి ప్రభుత్వ బడులు డిజిటలైజ్ అయితే ప్రైవేట్ పాఠశాలలు కూడా పోటీ పడక తప్పదని జగన్ అన్నారు. 8వ తరగతిలో అడుగుపెట్టిన ప్రతీ విద్యార్థికి నా పుట్టినరోజున ట్యాబ్స్ ఇస్తున్నామని తెలిపారు. రెండేళ్ల సమయం ఇస్తే... కార్పొరేట్ బడులతో.. ప్రభుత్వ బడులు పోటీ పడేలా చేస్తామన్నారు. హైయర్ ఎడ్యుకేషన్‌లోనూ మార్పులు తీసుకొచ్చామని, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జగన్ తెలిపారు. వైకాపా హయాంలో కొత్తగా 14 డిగ్రీ కాలేజీలు తీసుకొచ్చామని, 17 మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయని జగన్ తెలిపారు. 45 నెలల్లో డీబీటీ ద్వారా నేరుగా 1.9లక్షల కోట్లు అందించామని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఫీజులు చెల్లిస్తున్నామని, ఫీజులు మాత్రమే కాదు.. వసతి ఖర్చులు కూడా ఇస్తున్నామని జగన్ అన్నారు. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరిగిందని జగన్ తెలిపారు.

### ప్రతిపక్షాలకు మరోసారి సవాల్..

సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలకు మరోసారి సవాల్ విసిరారు. మంచిచేసే ఈప్రభుత్వం నిత్యం ఎవరితో యుద్ధం చేస్తుందో తెలుసా... కుటుంబ విలువలు, మానవత్వంలేని దుష్ట చతుష్టయంతో యుద్ధం చేస్తోందన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అని గత ప్రభుత్వం పాలన చేసిందని విమర్శించారు. మనది డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ బెన్ ఫిట్ విధానమని అన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, చంద్రబాబు, వీరికి తోడు దత్త పుత్రుడు పవన్ కల్యాణ్ అని అన్నారు. బాబు, దుష్ట చతుష్టయానికి సవాల్ విసురుతున్నాన్నారు. వైకాపా ప్రభుత్వం మంచి చేయలేదని నమ్మితే పొత్తు కోసం వారికి ఎందుకు ఆరాటం.. ఎందుకు ఈ తోడేళ్లు ఏకం అవుతున్నాయని అడుగుతున్నానన్నారు. 175 సీట్లలో ఒంటరిగా పోటీ చేసి వైకాపాను ఎదుర్కొనే సత్తా ఉందా? అని సవాల్ చేశారు.

'నీచ రాజకీయం ఎంత చేసినా.. ప్రజలే నా ధైర్యం, నా నమ్మకం.. నా ప్రయాణంలో నేను ఆధారపడేది ఆ దేవుడు, ప్రజల మీదే.. వాళ్లలాగా నేను పొత్తుల గురించి ఆధారపడను, పెట్టుకోను.. 175 నియోజకవర్గాలలో ఒంటరిగా వెళుతున్నా.. మీకు ఒంటరిగా వచ్చే దమ్ము, ధైర్యం ఉందా? అని అడుగుతున్నా.. మీరు ఎంత చేసినా చివరికి మంచే గెలుస్తుంది.. అదే బైబిల్, ఖురాన్, భగవద్గీత చెబుతున్నాయి.. ఏ సినిమా చూసినా అందులో చివరికి మంచి చేసే వారే గెలుస్తారు.. ప్రజలంతా నిండు మనసుతో నాకు అండగా ఉండాలని కోరుకుంటున్నాను' అని సీఎం వ్యాఖ్యానించారు.

# రాష్ట్రం ఏం నష్టపోయిందో ప్రజలు గమనించారు..

అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం గెలుపు ప్రజా విజయమని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ప్రజా తీర్పును జగన్ సర్కార్‌పై తిరుగుబాటుగా చూడాలన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇన్నేళ్లు రాష్ట్రం ఏం నష్టపోయిందో ప్రజలు గమనించారని.. చైతన్యం, బాధ్యతతో వచ్చి ఓట్లేశారన్నారు. నాలుగేళ్లలో జగన్ విధ్వంస పాలన కొనసాగించారని చంద్రబాబు విమర్శించారు.

### జగన్ సొంత నియోజకవర్గంలోనూ తిరుగుబాటు

''జగన్ బాధ్యత లేని వ్యక్తి. మోసాలు చేయడంలో దిట్ట. ఆయనది ధనబలం.. రౌడీయిజం.. అవి ఎప్పటికీ శాశ్వతం కాదు. వచ్చే ఎన్నికల్లో జగన్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదు. ఉగాది పంచాంగాన్ని ప్రజలు రెండు రోజుల ముందే చెప్పారు. జగన్ అక్రమాలను నమ్మి వాటితోనే ముందుకెళ్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని అవకతవకలకు పాల్పడాలో అన్నీ చేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు మాట్లాడితే కేసులు పెట్టించి వేధించారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనూ తిరుగుబాటు ప్రారంభమైంది. నేరాల్లో అధికారులను భాగస్వామ్యం చేస్తున్నారు. వైసీపీ పాలనలో కార్యనిర్వాహక వ్యవస్థ నిర్వీర్యమయ్యే పరిస్థితి నెలకొంది. సీఎస్ సహా అధికారులను కోర్టులు చీవాట్లు పెట్టే పరిస్థితి వచ్చింది. శాసనసభ, మండలిని ప్రహసనంగా మార్చారు. కోర్టులు, జడ్జిలను బ్లాక్ మెయిల్ చేసేవిధంగా ప్రవర్తించారు.

### ఓటమిని అంగీకరించలేని పరిస్థితిలో వైసీపీ

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐదో తరగతి చదివిని వ్యక్తికీ ఓటు హక్కు కల్పించారు. ఓటుకు రూ.10వేలు, వెండి నగలు ఇచ్చి మభ్యపెట్టారు. టీడీపీ ప్రచారం నిర్వహించకుండా అడ్డంకులు సృష్టించారు. ఎన్నికల్లో దొంగ ఓట్లు నివారించడం పెద్ద సమస్యగా మారింది. కౌంటింగ్ హాలులోనూ అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. ఎమెల్సీ ఎన్నికలకు పులివెందుల నుంచి మనుషులను పంపారు. పోరాడి చివరకు టీడీపీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించినా డిక్లరేషన్ ఇవ్వలేదు. రీకౌంటింగ్ చేయాలని ఒత్తిడి తెచ్చారు. ఓటమిని అంగీకరించలేని పరిస్థితి వైకాపాది. మీ పని అయిపోయింది.. ఇకపై మీ ఆటలు సాగవు'' అని వైకాపాను ఉద్దేశించి చంద్రబాబు అన్నారు.

# ఏపీ భవిష్యత్తుకు పట్టభద్రులు మార్గదర్శకులు

(మొదటిపేజీ తరువాయి)

పట్టభద్రులు దారి చూపారు. రాష్ట్రాన్ని అధోగతిపాల్జేస్తున్న తీరుకు పట్ట భద్రులు తమ ఓటు ద్వారా నిరసన తెలిపారు. ఈ ఫలితాలు ప్రజల ఆలో చన ధోరణిని తెలియజేస్తున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఇలాంటి వ్యతిరేక ఫలితమే ఉంటుంది. ప్రజాకంటక పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు'' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

### పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి..

అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రాథమిక అంచనా మేరకు 2 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నాయి అని క్షేత్ర స్థాయి సమాచారం ద్వారా తెలిసింది. ఇప్పటికే రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా కౌలు రైతులు అప్పులతో సతమతమవుతున్నారు. ఈ సమయంలో వడగండ్లతో కూడిన వర్షాలు వారిని మరింత కుంగదీస్తున్నాయి. వీరికి తక్షణ ఆర్థిక సాయంతోపాటు పంట నష్ట పరిహారాన్ని సత్వరమే అందించాలని కోరారు.

పల్నాడు ప్రాంతంలో మిర్చి రైతుల బాధలు నా దష్టికి వచ్చాయి. కళ్ళాల మీద పంట నీట మునిగిపోవడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ దఫా ధర పెరుగుతోందని ఆశపడ్డ రైతులకు ఆవేదనే మిగిలింది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని మిర్చి రైతులు సైతం నష్టపోయారు. అదే విధంగా ఉమ్మడి కష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మామిడి, మొక్క జొన్న, పొగాకు రైతులు కూడా దెబ్బ తిన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటల మీద ఆధారపడ్డ రైతులకు ఈ అకాల వర్షాలు, గాలులు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. అరటి, మొక్కజొన్న, కర్బూజ, బొప్పాయి లాంటి పంటలు దెబ్బ తిన్నాయి. నెల్లూరు జిల్లాలో వరి రైతులు తమ పంట అమ్ముకొనే సమయంలో వర్షాలతో నష్టాల పాలయ్యారు. ఈ అకాల వర్షాలు, ఈదురు గాలులు వల్ల దెబ్బ తిన్న రైతాంగాన్ని ఆదుకొనే విషయంలో ప్రభుత్వం ఉదారంగా, మానవతా దక్పథంతో వ్యవహరించాలి. పంట నష్టాల గణాంకాలను పార్టీలు, వర్గాలతో సంబంధం లేకుండా నమోదు చేయాలని అధికారులను కోరుతున్నాను. మా పార్టీ నాయకులకు సైతం క్షేత్ర స్థాయిలో పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించి ధైర్యం చెప్పాలని తన ప్రకటనలో సూచించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.

# అవి స్మార్ట్ మీటర్లు కాదు.. డిజిటిల్ మీటర్లు..

అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో వ్యవసాయ మోటార్లకు మీటర్లపై చర్చ జరిగింది.. ఈ సందర్భంగా అధికార, ప్రతిక్షాల మధ్య సభలో సవాళ్ల పర్వం చోటు చేసుకుంది. మూడు ఎమ్మెల్సీల్లో ఓటమి పాలైనందుకు వైసీపీ సభ్యుల మైండ్ బ్లాంక్ అయ్యిందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి సీదిరి అప్పలరాజు.. ధైర్యం ఉంటే టెక్కలిలో రాజీనామా చేసి గెలవాలని ఛాలెంజ్ విసిరారు. తాను కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు. మరోవైపు.. వ్యవసాయ మోటార్లకు బిగించిన మీటర్లపై క్లారిటీ ఇచ్చారు విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. శ్రీకాకుళంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు స్మార్ట్ మీటర్లు కాదు డిజిటల్ మీటర్లు మాత్రమేనన్న ఆయన.. పైలట్ ప్రాజెక్టుగా ఆ ప్రాంతంలో డిజిటల్ మీటర్లు బిగించాం.. మీటర్లు బిగించటం వల్ల దాదాపు 33 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఆదా అయ్యిందన్నారు.. వ్యవసాయ విద్యుత్ మీటర్ల వల్ల 33 శాతం విద్యుత్ ఆదా అయినట్టు తేలిందని స్పష్టం చేశారు. అయితే, టీడీపీ, కమ్యూనిస్టులు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు మంత్రి పెద్దిరెడ్డి.. రాష్ట్రంలో 10 వేల మంది మినహా 18 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.. రైతులకు 9 గంటల పగటి పూటే ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. కేవలం గృహ వినియోగదారులకు మాత్రమే స్మార్ట్ మీటర్లు పెట్టాలని భావిస్తున్నాం.. వ్యవసాయం దండగ అని చంద్రబాబు అన్న విషయాలను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు అని ఎద్దేవా చేశారు.. ఇక, వ్యవసాయానికి విద్యుత్ మీటర్ల అంశం పై టీడీపీ, వైసీపీ సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది.. స్మార్ట్ మీటర్లు రైతులకు ఉరితాడులను వ్యాఖ్యానించారు అచ్చెన్నాయుడు.. ఆ ఆరోపణలను తిప్పి కొట్టారు వైసీపీ సభ్యులు.. ఎఫ్ఆర్బీఎమ్ లో రుణ పరిమితి పెంచుకోవడానికే ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టడం దారుణమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించగా.. ఉచిత విద్యుత్ ఇస్తే కరెంట్ తీగల పై బట్టలు ఆరేసుకోవాల్సిందే అన్నారు చంద్రబాబు అంటూ ఫైర్ అయ్యారు మంత్రి జోగి రమేష్.. విద్యుత్ ఛార్జీలు తగ్గించమని అడిగితే బషీర్ బాగ్‌లో రైతులను గుర్రాలతో తొక్కించిన చరిత్ర చంద్రబాబుదన్న ఆయన.. పార్టీ లేదు బొక్కా లేదు అన్న అచ్చెన్నాయుడు క్యారెక్టర్ గురించి మాట్లాడుతున్నారు.. అంటూ ఎద్దేవా చేశారు.

## దేశంలో పెరిగిన విద్యుత్ వినియోగం..

(మొదటిపేజీ తరువాయి)

మార్చి 16, 2023 నుండి జూన్ 15, 2023 వరకు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని మంత్రిత్వ శాఖ కోరింది. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏసీలు, రిఫ్రిజ్ రేటర్ల అధిక వినియోగం ఉండటం వల్ల డొమెస్టిక్ వినియోగం కూడా ఎక్కువగా ఉండనుంది. ఏప్రిల్ నుంచి భారతదేశంలో అధికి విద్యుత్ డిమాండ్ ఉండనుంది. దీన్ని తీర్చడం ప్రభుత్వానికి సవాల్‌గా మారనుంది.

## వైసీపీ ధర్మ యుద్ధమే చేస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

చేయి. ఒక్క మాట అయినా అనగలవా? దత్త పుత్రుడు లేకుండా అడుగు బయటపెట్ట లేని పరిస్థితి ఎందుకు? పశ్చిమ రాయల సీమ ఎన్నికల్లో అధికారులు వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉంది. టీడీపీలోని పెద్ద పెద్ద నాయకులు ఏజెంట్లుగా వచ్చి కూర్చున్నారు. ఈ దబాయింపులకు ఎందుకు పార్టీ. అసలు మేం అధికారంలో ఉన్నామా అనే మాకే ఒక్కోసారి అనుమానం వస్తుంది. మేం ఆధారాలతో అవకతవకలు చూపించామా లేదా? ప్రజాస్వామ్య బద్ధంగానే పోరాటం చేశాం. బుల్డోజ్ చేయటం మాకు చేతకాదు. అధికారులు మా అడుగులకు మడుగులు ఎత్తేటట్లు అయితే ఫలితాలు ఇలా ఉండవు.స్కిల్ డెవలప్మెంట్ స్కాం లాంటివి జరిగేవి. చంద్రబాబు అంబేద్కర్ చెప్పాం వ్యాఖ్య లు చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. ఎవరైనా దళితుడిగా పుట్టాల నుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు గురించి చెప్పించుకునే పరిస్థితిలో వైసీపీ లేదు. చంద్రబాబు రిజెక్టెడ్ పొలిటీషియన్. ఈ జీవితంలో శాసనసభలో అడుగు పెట్టే అవకాశాన్ని కోల్పోయాడన్నారు సజ్జల. పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల అవకతవకల పై సహే తుకమైన ఆధారాలు చూపించాం. రిటర్నింగ్ అధికారి అలా ఎందుకు నిర్ణయం తీసుకున్నారో మాకు తెలియదు. కోర్టులో సవాలు చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నాం అన్నారు సజ్జల.

## చంద్రబాబు దోపిడీ దొంగ.. శిక్ష తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు కోర్టుల ముందు ముద్దాయిగా నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. చంద్రబాబు దోపిడీ దొంగ అన్నారు బొత్స. బయటపడటం అంత తేలిక కాదు. సైమన్స్ కంపెనీ ఎండార్స్ మెంట్. ఎక్కడ అలసత్వం జరిగింది? ఏ సెక్షన్‌ను ప్రభావితం చేయలేక పోయాం అనేది విశ్లేషించుకుంటాం అన్నారు. దీంట్లో ఏముంది? ఈ పార్టీ జగన్ రెక్కల కష్టంతో పుట్టింది వైఎస్సార్ స్ఫూర్తితో వచ్చింది. చంద్రబాబు లాగా మామను వెన్నుపోటు పొడవలేదు. స్కిల్ కుంభకోణంలో చంద్రబాబు పాత్ర ఉంది. పాత్ర ఉందని కచ్చితంగా నిరూపించగలం అని ధీమా వ్యక్తం చేశారు.

## కోస్తాలో విస్తారంగా వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

కంటే ఐదారు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి.

### పలు చోట్ల పంటలకు నష్టం..


దక్షిణ కోస్తా అల్పపీడన ద్రోణితో కురుస్తున్న వర్షాలు బీభత్సం సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలకు పంటలు, పశువులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది. వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వీచాయి. మొక్కజొన్న పంట నేలకొరిగింది. మామిడి, పొగాకు, మొక్కజొన్న, మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్లాల్లో ఆరబెట్టిన పంట తడిసి ముద్దవుతోంది. వర్షం విడవకుండా పడుతుండటంతో తడిసిన మిర్చి పంటను ఆరబెట్టేందుకు సాధ్యం కావడం లేదు. టార్పాలిన్లు, బరకాలు కప్పుతున్నా పంట తడుస్తూనే ఉంది. దీంతో పంట నాణ్యత తగ్గి, రంగుమారి డిమాండ్ పడిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఒకరోజు పాటు 11 మంది టీడీపీ సభ్యుల సస్పెన్షన్..

అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరవ రోజు ఆదివారం కొనసాగాయి. వాయిదా తీర్మానం కోరుతూ టీడీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. పెరిగిన విద్యుత్ చార్జీలపై టీడీపీ వాయిదా తీర్మానం కోరింది. అయితే.. సభ వాయిదాకు ముందే వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. దీంతో టీడీపీ చేస్తున్న ఆందోళనల మధ్యే సభలో డిమాండ్స్‌ను మంత్రులు ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలోనే మోటర్లకు మీటర్లు.. రైతులకు ఉరితాళ్లు అంటూ ప్లకార్డులతో టీడీపీ నిరసన చేపట్టింది. రూ.6 వేల కోట్ల కుంభకోణం మోటర్లకు మీటర్లు అంటూ టీడీపీ ఆందోళన దిగింది. స్పీకర్ పోడియంను టీడీపీ సభ్యులు చుట్టుముట్టారు. కాసేపు అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. దీంతో స్పీకర్ 11 మంది టీడీపీ సభ్యులను ఒక రోజు పాటు సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ 11 మందిలో గణబాబు, వెలగపూడి రామకృష్ణ, అచ్చెన్నాయుడు, నిమ్మల చిన్నరాజప్ప, ఆదిరెడ్డి భవాని తదితరులను వరసగా ఆరవ రోజు అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేసి బయటకు పంపించారు.

## స్కిల్ డెవలప్మెంట్ పేరుతో టీడీపీ నేతల భారీ దోపిడీ

### ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి



అమరావతి, మార్చి 19 (మనం న్యూస్): స్కిల్ డెవలప్మెంట్ పేరుతో టీడీపీ నేతలు భారీగా దోచుకున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి విమర్శించారు. రూ.3,300 కోట్ల పెట్టుబడి అని మోసం చేశారని తెలిపారు. గుజరాత్ మోడల్ అని అబద్దాలు చెప్పి స్కాం చేశారని పేర్కొన్నారు. సెమెన్స్ 90 శాతం పెట్టుబడి పెడుతుందని అబద్ధాలు చెప్పారని గుర్తు చేశారు. 10 శాతం ప్రభుత్వం నిధులు ఇవ్వాలని చెప్పి రూ.371 కోట్లు రిలీజ్ చేశారని విమర్శించారు. గంటా సుబ్బారావు, సుమన్ బోస్ మధ్య ఈ ఒప్పందం జరిగిందని తెలిపారు. సుమన్ బోస్కి, సిమెన్స్ కంపెనీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయినా సిమెన్స్ పేరుతో రూ.371 కోట్లు దోచుకున్నారని తెలిపారు. నిధుల విడుదలకు ఆర్థిక శాఖ అధికారులు అభ్యంతరం తెలిపిన చంద్రబాబు చెప్పినందుకే డబ్బులు రిలీజ్ చేశారని వివరించారు. డిజైన్టెక్ వాళ్లు చెప్పినట్లుగానే ఎంవోయూ చేసుకున్నారని చెప్పారు. జీవోలో ఉన్న అంశాలు ఎంవోయూలో లేవన్నారు. ఎలాంటి టెండర్ కూడా లేకుండా ప్రాజెక్టుకు ప్లాన్ చేశారన్నారు. సుమన్ బోస్కు సిమెన్స్కి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. సిమెన్స్కి కేవలం 58 కోట్ల విలువైన సాఫ్ట్వేర్ మాత్రమే కొన్నారని తెలిపారు. ఈ అక్రమాలపై జీఎస్టీ, ఇన్కంట్యాక్స్, ఈడీ విచారణ చేస్తున్నాయని చెప్పారు. ఈ స్కామ్లో ఇప్పటికే ఈడీ నలుగురిని అరెస్టు చేసిందని మంత్రి బుగ్గన తెలిపారు.

# ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ

తిరుపతి, మార్చి 19, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ నాలుగు కాళ్ల మండపం నుంచి బండ్ల వీధి వైపుగా, గ్రూప్ థియేటర్స్ మరియు గాంధీ విగ్రహం సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఎమ్మెల్సీగా గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత రెండవ ప్రాధన్యత ఓటు వేసి విజయాన్ని అందించిన మేధావులైన విద్యావంతులకు పట్టభద్రులకు గెలుపుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.పట్టభద్రులు అందించిన విజయంతో కార్యకర్తలు నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి 2024లో తెలుగుదేశం








పార్టీ అధికారంలో తీసుకొచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసే వరకు తమ ఉత్సాహాన్ని పోరాటాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ..... ఆంధ్ర రాష్ట్రంలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మూడు స్థానాలుకు మూడు స్థానాలు తెలుగుదేశం పార్టీని పట్టభద్రులు గెలిపించారు. వైయస్సార్సీపి పార్టీ ఎన్ని దొంగోట్లు చేర్చి అర్హత లేని వ్యక్తులను తీసుకొచ్చి ఎలక్షన్ బూతులు దగ్గర దొంగ ఓట్లు వేయించారు. ఇది ఏమిటని ప్రశ్నిస్తే? వారిని అక్రమంగా అరెస్టులు చేసి తరలించారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి అబద్దాల జాబ్ క్యాలెండర్ చూసి విసిగిపోయిన పట్టభద్రులు వైయస్సార్సిపి పార్టీకి ఓటు ద్వారా ఓడించి బుద్ధి చెప్పారు. జగన్ రెడ్డి అరాచకాలు ప్రజలు గమనిస్తూ ఉన్నారు 2024లో వైయస్సార్సీపీ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని దానికి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సాక్ష్యం అని తెలియజేస్తున్నాను. తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ మాట్లాడుతూ.... తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు తో బూతుల్లో జొరబడడం మనం చూసాం. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జు బొజ్జల సుధీర్ రెడ్డి , సూళ్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, గూడూర్ ఇంచార్జ్ పాశం సునీల్ ,వెంకటగిరి ఇంచార్జ్ కొరుగొండ్ల రామకృష్ణ, సత్యవేడు ఇంచార్జ్ ఎతీ. హెలెన్,మాజీ మంత్రివర్యులు పర్సా రత్నం, మాజీ శాసనసభ్యులుహేమలత ,కందుకూరు ఇంచార్జ్ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అనుబంధ కమిటీ నాయకులు, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## చక్కగా సేవ చేసి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి

**- శ్రీవారి సేవకులకు టీటీడీ జేఈవో శ్రీవీర బ్రహ్మం పిలుపు**





తిరుపతి(టీటీడీ), మార్చి 19, మనం న్యూస్: శ్రీవారి సేవకులు ఎప్పటిలాగే ఈ సారి కూడా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు,కళ్యాణోత్సవంలో భక్తులకు చక్కని సేవలు అందించాలని టీటీడీ జేఈవో శ్రీవీరబ్రహ్మం పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో భాగంగా ఆదివారం ఒంటిమిట్టలో శ్రీవారి సేవకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 5వ తేదీ స్వామివారి కల్యాణం రోజున సాయంత్రం 4 గంటల నుండే భక్తులు గ్యాలరీల్లోకి వస్తారని అన్నారు .భక్తులకు అన్నప్రసాదం, లడ్డూ ప్రసాదం,అక్షింతలు,పసుపు,కుంకుమ , వాటర్ పాకెట్లు ఉంచిన బ్యాగు అందిస్తామని చెప్పారు. శ్రీవారి సేవకులు గ్యాలరీల్లో ఉండి భక్తులందరికీ ఈ బ్యాగులు అందించాలని చెప్పారు. భక్తులతో మర్యాద పూర్వకంగా, ఓపికతో వ్యవహరించాలన్నారు. శ్రీవారి సేవకులు ఎక్కడ సేవ చేయాలో నిర్ణయించి అందుకు సంబంధించిన పాసులు ముందే ఇస్తామని జేఈవో చెప్పారు. సేవకోసం వచ్చే వారికి ఆహారం ఇతర సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. టీటీడీలో శ్రీవారి సేవ విభాగానికి ఎంతో గౌరవం గుర్తింపు ఉన్నాయన్నారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల్లో అద్భుత సేవలందించి ఈ పేరు నిలుపుకోవాలని శ్రీవీరబ్రహ్మం కోరారు.ఎస్వీబీసి సిఈఓ షణ్ముఖ్ కుమార్, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, పిఆర్వో డాక్టర్ రవి, జిఎం ట్రాన్స్ పోర్ట్ శేషారెడ్డి ,శ్వేత డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, విజివో మనోహర్ పాల్గొన్నారు.....

## మార్చి 22న తిరుమల శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం


**- మార్చి 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**- మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు**

**- మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు**

తిరుమల,మార్చి 19, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 22వ తేదీన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ఆస్థానం శాస్త్రోక్తంగా జరుగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఉదయం 3 గంటలకు సుప్రభాతం, నిర్వహించి అనంతరం శుద్ధి నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 22వ తేదీన శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జితసేవలైన కళ్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టిటిడి రద్దు చేసింది.మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు.... తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 21న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 22న ఉగాది ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్చి 21, 22వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఈ కారణంగా మార్చి 20, 21వ తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

## కుప్పంలో 24 వేల కేజీల బియ్యం సీజ్



కుప్పం, మార్చి 19, మనం న్యూస్: కుప్పం మున్సిపల్ పరిధిలోని విజలాపురం క్రాస్ బైరిగాని పల్లి గ్రామంలోవిజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు.దాడుల్లో భాగంగా సుమారు రూ.8,96,000విలువచేసే 24,890 కేజీల బియ్యంను స్వాధీనంచేసుకుని, 8 లక్షల రూపాయల విలువచేసే లారీని సీజ్చేసినట్లు అధికారులు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## వన్నె కుల క్షత్రియ నేతలారా

**- ఏక పక్షంగా వ్యవహరించ వద్దు**

**- దామోదరం దాడి చేసి ఉంటే రాజకీయ సన్యాసానికి సిద్ధం**

**- పురపాలక మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల రవి సవాల్**

శ్రీకాళహస్తి, మార్చి 19, మనం న్యూస్: వన్నెకుల క్షత్రియ నేతలు ఏక పక్షంగా వ్యవహరించ కూడదని... ఏర్పేడులో వైసీపీ నేత దామోదరంపై బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దాడి చేసినట్లు నిరూపిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని వన్నెకుల క్షత్రియ నేత, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల రవి సవాల్ విసిరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఈ నెల 13న ఏర్పేడులో వన్నెకుల క్షత్రియ కులానికి చెందిన దామోదరంపై టీడీపీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దాడి చేశారని చెబుతుండటం పచ్చి అబద్ధమన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆయన దామోదరంతో మర్యాద పూర్వకంగా అన్నా అని సంబోదిస్తూ మాట్లాడారే తప్ప కనీసం పరుషంగా కూడా మాట్లాడలేదన్నారు. అయినా కొంతమంది వన్నెకుల క్షత్రియ కుల నేతలు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని మిన్నల రవి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో వైసీపీ నేత చేస్తున్న ఆగడాలను అటువైపు ఉన్న వన్నెకుల క్షత్రియులు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. పేట బాలాజీ రెడ్డి క్రషర్ పనులను నాలుగేళ్లుగా ఆపేస్తే వీరంతా ఎందుకు అడగడం లేదన్నారు. పేట బాలాజీ రెడ్డి క్రషర్ ను ఆపేయడం వలన ఆయన రూ,3కోట్లకు పైగా నష్ట పోయారని మిన్నల రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వైసీపీ నేతల అరాచకం కాదా అని ఆయన నిలదీశారు. వన్నెకుల క్షత్రియ కులానికి చెందిన తనపై వైసీపీ నేతలు ఐదు అక్రమ కేసులు బనాయిస్తే వీరంతా ఎందుకు మాట్లాడ లేదన్నారు. ఇలా తప్పుడు కేసులు పెట్టడం అన్యాయం కాదా అన్నారు. దివంగత నేత పేట రాధారెడ్డిపై శ్రీకాళహస్తికి చెందిన ఓ నేత పట్ట పగలే పురపాలక సంఘం వద్ద దాడి చేయిస్తే ... నేడు మాట్లాడే వన్నెకుల క్షత్రియ నేతలు అందరూ ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. తొట్టంబేడు మండలానికి చెందిన బయ్యారెడ్డిపై వైసీపీ నేతలు దాడి చేసింది నిజం కాదా అన్నారు. అపుడు వీరంతా ఎందుకు స్పందించ లేదన్నారు. అందరికీ ఒకే న్యాయం ఉండాల ని... ఏక పక్షంగా మాట్లాడటం మంచిది కాదన్నారు. రష్ ఆస్పత్రి అధినేత, శాసనమండలి సభ్యులు డాక్టర సిపాయి సుబ్రహ్మణ్యంను తాను ఎంతో గౌరవిస్తానన్నారు. ఆయనను తాను విమర్శించక పోయినా... కొంతమంది వన్నెకుల క్షత్రియ నేతలు తన మాటలు వక్రీకరిస్తూ ప్రచారం చేయడం తగదన్నారు. ఇలాంటి విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని వైసీపీకి చెందిన వన్నెకుల క్షత్రియ నేతలకు మిన్నల రవి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు వన్నెకుల క్షత్రియులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ విజయం

**- 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం పార్టీ అధ్యక్షులు**



బంగారుపాలెం, మార్చి 19, మనం న్యూస్ : ఈనెల 13వ తేదీ జరిగిన ప్రకాశం. నెల్లూరు. చిత్తూరు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీకాంత్ విజయం సాధించాలని ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు ఎన్ పి. జయ ప్రకాష్ వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ ఉప అధ్యక్షులు జనార్ధన్ గౌడ్. భాష్మ వంశీ పార్లమెంటు సభ్యులు మాజీ ఎంపీటీసీ కోదండ యాదవ. పార్లమెంటు తెలుగుదేశం పార్టీ సభ్యులు కోకో ప్రకాష్ నాయుడు. ధరణి.

మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. తగ్గువారిపల్లి వైస్ సర్పంచి లోకనాథ్ నాయుడు. జంబు వారి పల్లి మాజీ సర్పంచి కమనాథరెడ్డి. కవిచంద్రశేఖర్. నాసిర్. మాజీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జాకీర్. తెలుగు యువత రమేష్. గిరిబాబు. టేకుమంద యూత్ అధ్యక్షులు మనీ. వెంకటేశు. పోతులపట్టు మహిళ అధ్యక్షురాలు లగడపాటి కృష్ణకుమారి. దేవాని. పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పలువురు జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అని నినాదాలు చేస్తూ సైకో పోవాలి సైకిల్ రావాలి అని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా బాన సంచులు పేరుస్తూ జై చంద్రబాబు జై జై చంద్రబాబు జై లోకేష్ జై జై లోకేష్ అని నినాదాలు చేస్తూ బాణ సంచల పేరుస్తూభారీ ర్యాలీ చేపట్టారు వైయస్సార్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికలు నిదర్శనమని పార్టీ నాయకులు పార్టీ కార్యాలయము ఆవరణములో తెలిపారు. అనంతరం రాష్ట్రములో జిల్లాలో మండలాల్లో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసే విధముగా ప్రతి కార్యకర్త 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కానుక ఇవ్వాలని పార్టీ అధ్యక్షులు అ.జూ.కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వైయస్సార్ చేస్తున్న అరాచీకులను కార్యకర్తలకు ఇంటింటికి వెళ్లి వివరించి చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు తిమ్మాజిపల్లి రాజేంద్రనాయుడు. జయచంద్ర నాయుడు. అనుబన్న. రఘు. మొగిలి మంజునాథ్. శివ. జెసిపి శివ. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బొల్లినేని జన్మదిన వేడుక

**- పార్టీలకతీతంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు**



శ్రీకాళహస్తి, మార్చి 19, మనం న్యూస్: ప్ర ముఖ ప్రజా సేవకుడు, సౌమ్యుడు అయిన బొ ల్లినేని జగన్నాథం నాయుడు జన్మదిన వేడుక ఆదివారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. అన్ని పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వీరే కాకుండా శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని పలు గ్రామాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చాలా కాలంగా 500 మంది పేదలకు అన్నదానం చేస్తూ వారి మన్ననలు అందుకుంటున్న జగన్నాథం నాయుడు కి ప్రజాభిమానం ఏ స్థాయిలో ఉందో జన్మదిన వేడుకలకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే అర్థమవుతుంది.ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజలు ఆయనను నేరుగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం గమనార్హం.



## ఘనంగా టీడీపీ ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ



చెన్నేకొత్తపల్లి, మార్చి 19, మనం న్యూస్: పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాలరెడ్డి విజయం అనంతరం విజయోత్సవ ర్యాలీని చెన్నేకొత్తపల్లి మండల కేంద్రములో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఇందు లో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి చంద్రబాబు నాయకత్వం వర్థిల్లాలి, పరిటాల సునీత నాయకత్వం వర్ధిల్లాలి, జై చంద్రబాబు జై జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. స్థానిక బస్టాండు సర్కిల్ వద్ద కేక్ కట్ చేసి పటాసులు కాల్చి సంబరాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు చెన్నకేశవ గౌడ్, బీసీ యజే శంకర్, పార్థసారథి,తెలుగు యువత బెస్త నాగార్జున, శంకర, టి ఎన్ ఎస్ ఎఫ్ నరేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి ముత్యాలు, మాడెం సూర్యనారాయణ రెడ్డి, రాజు,కోళ్ల సూరి, గేటు కిష్టప్ప, నాగరాజు,కెసిఆర్,ఓబిరెడ్డి, ముష్టి కోవెల నరసింహులు, ఐ టి డి పి పవన్, వెంకటరెడ్డి, హేమాద్రి గార్లదిన్నె భాస్కర్, గుడిపల్లి రామాంజి, కానశివారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు పాల్గొన్నారు.

## వశికేరి చారిటబుల్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు..



ఉరవకొండ, మార్చి 19, (మనం న్యూస్): ఈనెల 8న ఉరవకొండ పట్టణంలో శ్రీ వాణి విద్యానికేతన్ ప్రయివేట్ పాఠశాల ఆవరణంలో వశికేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నంద్యాలకు చెందిన శాంతిరాం ఆసుపత్రి వైద్యుల సహకారంతో వంద మంది కి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా కంటి వైద్య శిబిరంలో కంటి సమస్య తీవ్రతను బట్టి శస్త్ర చికిత్స కు ఎంపికైన వారిని వసికేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేయించారు. శస్త్ర చికిత్స చేయించుకున్న వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఆదివారం ఉరవకొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు వసికేరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను కలిసివసికేరి గోపీనాథ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వసికేరి రమేష్, వైస్ చైర్మన్ వసికేరి మల్లికార్జున, ట్రెజరర్ మహేష్ కు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖులచే తిరుపతి సాహిత్య బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

### వడ్డి సుధాకర్ ను సన్మానించిన అనంత డిప్యూటీ మేయర్



చిలమత్తూరు, మార్చి 19 మనం న్యూస్: శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ శ్రీ.డా.కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో , చేజెర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్టు సహకారంతో తిరుపతిలో జరుగు ప్రపంచ తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాల పోస్టర్ ను ఈరోజు శ్రీ శ్రీ కళావేదిక అనంతపురం జిల్లా యువజన కమిటీ మరియు ప్రధాన కమిటీల సమక్షంలో అనంతపురం మాజీ ఎమ్మెల్యే శ్రీ.వైకుంఠం ప్రభాకర్ చౌదరి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి మరియు ప్రముఖ కవి తరిమెల అమరనాథ్ రెడ్డి వారి చే పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు రమేష్ నారాయణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కమిటీ అధ్యక్షులు వడ్డి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చిన్నారి అనిల్ కుమార్ , కార్యదర్శి అశోక్ కుమార్ , ప్రధాన కమిటీ సభ్యులు టీవీ రెడ్డి గారు, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల తిప్పేస్వామి, నవీన్ కుమార్ పాల్గొనడం జరిగింది

## లోకేష్ యువ గళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన తెలుగు యువత ఉపాధ్యక్షుడు



హిందూపురం, మార్చి 19 మనం న్యూస్: టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో చేస్తున్న అరాచకాలను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర కదిరి నియోజకవర్గానికి చేరుకున్న సందర్భంగా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు టీ. భార్గవ్ లోకేష్ యువ గలం పాదయాత్రకు సంఘీభావం తెలిపారు వేలాదిమంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు నడుమ పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ కు టీ. భార్గవ్ ఘనంగా స్వాగతం పలికి అభినందిస్తూ కొక్కంటి క్రాస్ నుండి తనకల్లు వరకు నారా లోకేష్ అడుగులో అడుగులు వేస్తూ సంఘీభావం తెలిపారు తెలుగు యువత అందరూ కలిసిమెలిసి గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి నీ ప్రజలకు వివరిస్తూ ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకొని వాటి కీ పరిష్కార మార్గం చూపే విధంగా ప్రజలను చైతన్య వంతం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నారా లోకేష్ సూచించినట్లు భార్గవ్ తెలిపారు

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన: ఆర్డీఓ



నార్పల, మార్చి 19(మనం న్యూస్ ): నార్పల మండలంలోని వెంకటాంపల్లి, మద్దలపల్లి ,నాయనపల్లి,పలు గ్రామాల్లో భారీగా కురిసిన వడగండ్ల వర్షానికి అరటి,బొప్పాయి,మొక్కజొన్న, వరి దెబ్బతిన్న పంటలను ఆర్ డి ఓ పరిశీలించారు.దాదాపు కొన్ని వందల ఎకరాల్లో ని చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బ తిన్న పంటను పరిశీలించారు .అలాగే రైతు ల తో మాట్లాడుతూ దెబ్బ తిన్న పంటలకు ప్రభుత్వం నుండి సాయం అందేలా చేస్తామని రైతు లకు చెప్పారు.పంట నష్టం మీద పూర్తి విచారణ చేసి సమగ్ర నివేదిక పంపాలని రైతు భరోసా సిబ్బందిని ఆదేశించడమైనది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, ఎస్ ఐ రాఘవ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలన విద్యతోనే సాధ్యం: జిల్లా కలెక్టర్

- -పేద విద్యార్థులకు అండగా జగనన్న కుటుంబ పెద్దగా
- - జిల్లాలో 32909 తల్లుల ఖాతాల్లో రూ.22,85,13,487లు నిధులు జమ
- - 36391 మంది విద్యార్థులకు లబ్ధి
- - రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి
- - జిల్లా,కలెక్టర్ విద్యార్థులకు నమూనా చెక్కును విద్యార్థులకు అందజేశారు



సత్య సాయి, జిల్లా మార్చి 19 మనం ప్రతినిధి : పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన క్రింద 2022 అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికానికి నిధుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి యన్.టి.ఆర్ జిల్లా తిరువూరులో ఆదివారం ప్రారంభించారు. డి.బి.టి విధానంలో బటన్ నొక్కి 9.86 లక్షల మంది విద్యార్థులకు లబ్దిని చేకూరుస్తూ రూ.698.68కోట్లను తల్లుల ఖాతాల్లో నేరుగా జమచేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కళాశాలలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే చెల్లిస్తున్నట్లు చెప్పారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు పూర్తి ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఏటా రెండు వాయిదాలలో ఐటిఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన క్రింద రూ.13,311 కోట్లు నేరుగా తల్లుల ఖాతాల్లో జమచేసినట్లు స్పష్టం చేశారు. జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 36391మంది విద్యార్థులకు గాను 32909 తల్లుల ఖాతాల్లో రూ.22,85,13,487ల నగదును డి.బి.టి ద్వారా బటన్ నొక్కి జమచేశారు. ఇందులో 4,912ఎస్.సి విద్యార్థులకు గాను 4457మంది తల్లుల ఖాతాల్లో రూ.39542101లు, 2044 మంది ఎస్.టి విద్యార్థులకు గాను 1829 మంది తల్లుల ఖాతాల్లో రూ.12378819లు, 19356 మంది బి.సి విద్యార్థులకు గాను 17313 మంది తల్లుల ఖాతాల్లో రూ 111507283లు, 3785 మంది ఇ.బి.సి విద్యార్థులకు గాను 3520మంది తల్లుల ఖాతాల్లో రూ.30638391 జమ చేయడం జరిగింది.3431మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు గాను 3123 మంది తల్లుల ఖాతాల్లో రూ 16946358.లు, 2836మంది కాపు విద్యార్థులకు గాను 2643 మంది తల్లుల ఖాతాల్లో రూ 17353064.లు, 27 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు గాను 24 మంది తల్లుల ఖాతాల్లో రూ.1,47471లు వెరశి 32909మంది తల్లుల ఖాతాల్లో రూ.228513487లు జమచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, బి.సి. కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, బి.సి.సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి ఇతర అధికారులు , విద్యార్థులు తదితరులు హాజరయ్యారు .

## అకాల వర్షాలతో పంట నష్టం. ఆదుకోవాలంటూ 3గంటల పాటు రైతుల ఆందోళన. ఆర్.డీ.ఓ. హామీతో విరమణ



అనంతపురం, మార్చి 19 మనం న్యూస్ ప్రతినిధి: అకాల వర్షం, వడగండ్ల వానతో జిల్లాలోని పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఆదుకోవాలంటూ ఆదివారం ఏపి రైతుసంఘము జిల్లా సమితి అద్వర్యంలో రైతులు అనంతపురము తాడిపత్రి జాతీయ రహదారిలో వెంకటాపురం రోడ్డుపై మూడు గంటల పాటు బైటాయించి ఆందోళన నిర్వహించారు.ఈ సంధర్భంగా రైతుసంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి, డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత రెండురోజులుగా కురుస్తున్న అకాల వడగండ్ల వర్షానికి ఉద్యాన పంటలు పండ్లతోటలు, మొక్కజొన్నతో పాటు చిరుదాన్యాలు, కాయ గూరల తోటలు, వరిపోలాలు, నేలమట్టమ య్యాయన్నారు. ప్రభుత్వం స్పందించక పోవడంతోవెంకటాంపల్లి, మద్దలపల్లి గ్రామాల రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దయత్తున ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు.దెబ్బతిన్న పంట పొలాలను తాను పరిశీలించడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులు విలపిస్తున్నారన్నారు.పంట పెట్టుబడులకు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండి అధికవడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగుచేసినట్లు రైతులు చెప్పారన్నారు.రేపో, మాపో, అరటిగెలలు కోట్టి వచ్చే సొమ్మును అప్పులు తీర్చు కుందామనుకుంటే మాయదారి పిడుగులు, వడగండ్ల వానతో ఇలా జరిగిందని రైతులు వాపోతున్నారన్నారు.ఇప్పటివరకూ హర్టికల్చరల్ అధికారులు దెబ్బతిన్న రైతుల పోలాలను సందర్శించ లేదన్నారు. తాను కొంతమంది అధికారులతో మాట్లాడినప్పటికీ స్పంధన రాకపోవడంతో దాధాపు మూడు గంటలుపాటు హైవే రోడ్డులో మండుటెండలో రైతులు బైటయించడం జరిగిందన్నారు.వెంటనే సంబంధిత జిల్లా అధికారులు వచ్చి నష్టపరిహరం పై స్పష్టమైన హమీ ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా అరటి పంటలో ఒక్కో రైతు రు.10లక్షల నుండి రు.30లక్షల దాకా నష్టపోవడం జరిగిందన్నారు. కావున తక్షణమే ప్రభుత్వ సహయము ప్రకటించాలన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు, వెంటనే అరటి రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు.,మిగతా పంటలకు ఏకరాకు రు.50 వేల చొప్పున నష్టపరిహరము అందించాలన్నారు.నష్టపోయిన రైతులకు అరటి పిలకలు, డ్రిప్ పరికరాలు ఉచితంగా అందించాలన్నారు. అలాగే కాయగూర విత్తనాలు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఎరువులు పురుగుల మందులు ఉచితంగా అందించాలని అయన డిమాండ్ చేశారు. కాగా రైతులు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేస్తుండగా నార్పల తహశీల్దార్ రైతుల వద్దకెళ్లి ఆర్.డీ.ఓతో చరవాణితో మాట్లాడించారు.తాను వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఆర్. డీ. ఓ. హమీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతు సంఘము శింగనమల నియోజవర్గ అద్యక్షులు మధుయాదవ్,జిల్లా నాయకులు శివారెడ్డి, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు అరటివేముల గోపాల్,శేఖర్ నార్పల రైతుసంఘము అద్యక్షులు జొసెప్, సంజీవరాయిడు, రైతులు సుబ్బారెడ్డి,నాగేంద్రరెడ్డి,క్రిష్ణచెతన్యరెడ్డి, నారాయణ, రాజు, హరిక్రిష్ణ, శీనా, చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడండి.. పర్యావరణాన్ని రక్షించండి

- - ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లల గోపీచంద్
- - శ్రీ ప్రకృతి ధర్మపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కార్ 2023



కదిరి, మార్చి 19, మనం న్యూస్: అనంతపురం జిల్లాలో ప్రకృతిని పెంచి జిల్లా నుంచి కరువు పారద్రోలాలి అనే ఉద్దేశంతో పనిచేస్తున్న శ్రీ జి ప్రకృతి ధర్మ పీఠం ట్రస్ట్ జిల్లాలో పర్యావరణం కోసం కృషి చేసినటువంటి వ్యక్తిని గుర్తించి వారికి ఉగాది పురస్కారం 2023 అవార్డు ప్రధానం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా కదిరి ప్రాంతంలో ప్రకృతిపరిరక్షణ , పర్యావరణం పై అవగాహన కార్యక్రమాలను, మొక్కలు నాటడం , సీడ్ బాల్స్ తయారీ పై అవగాహన, అదే విధంగా బడి- చెట్టు వంటి కార్యక్రమాలను నిర్వహించి నందుకు గుర్తుగా శ్రీ జి ప్రకృతి ధర్మ పీఠం ట్రస్ట్ వారు 2023 ఉగాది పురస్కారాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ బ్యాట్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ను సన్మానించి, పురస్కారాన్ని అనంతపురం ఆరట్స్ కళాశాల ఆడిటోరియంలో ప్రధానం చేయడం జరిగింది, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న వ్యక్తులను, సంస్థలను గుర్తించి ఈ పురస్కారాలను ఇవ్వడం జరిగింది. కదిరి ప్రాంతానికి చెందిన చింత శరత్ కుమార్ రెడ్డి ప్రకృతి పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి పర్యావరణానికి కృషి చేస్తున్న చింత శరత్ కుమార్ రెడ్డిని సన్మానించారు, ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ, ప్రకృతిని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ సృష్టిలో జీవరాసులన్నిటిని సమాన దృష్టితో చూసేది ఒక ప్రకృతి మాత్రమే అని తెలిపారు. మానవుడు అవసరాల కంటే ఎక్కువ ప్రకృతి వాడుకొని నాశనం చేస్తున్నాడని దాని ద్వారానే ఈరోజు ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని తెలిపారు, ఈ అవార్డు ప్రధానం చేయడం ద్వారా నాలో ప్రకృతి పరిరక్షణ పట్ల మరింత బాధ్యతను పెంచినట్లు అయిందని ఈ సందర్భంగా తెలిపారు, ప్రతి మనిషి తన పుట్టినరోజు ఏ విధంగా జరుపుకుంటారు అదేవిధంగా మనకు అన్ని అవసరాలు తీరుస్తున్న ఈ యొక్క భూమాత పుట్టినరోజు ఉగాది నాడు అని తెలిపారు, మన అమ్మ మనల్ని 9 నెలలు కడుపులో పెట్టుకొని మోస్తుంది అందుకే అమ్మ అంటే అందరికి ప్రేమ, అలాంటి అమ్మే మన జీవితాంతం మనకు కావలసిన అవసరాలన్నీ తీర్చి మనల్ని మోస్తుంది, అలాంటి అమ్మకు రుణం తీర్చుకునే పుట్టినరోజు జరుపుకునే సందర్భం ఉగాది రోజున వస్తుంది. అనిఈ సందర్భంగా ప్రతి ఒక్కరు భూమాతకు నమస్కరించాలని కోరారు, కనీసం ఆ ఒక్క రోజైనా ఈ భూమాతకు నమస్కరించి తమ రుణాన్ని తీర్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చాడు , రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో పర్యావరణం పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి సామాజిక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లోనూ రైతుల్లోనూ విద్యార్థుల్లోనూ ప్రకృతి పట్ల అవగాహన పెంచి ఈ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు, ఈ సందర్భంగా అవార్డు కారణమైన మిత్ర బృందానికి మరియు శ్రీ జీ ప్రకృతి ధర్మపీఠం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీనివాస్ కి, కోఆర్డినేటర్ వెంకటేష్ మిత్రుల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉరవకొండలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం...

- - సర్పంచ్ లలిత, ఎంపీపీ చంద్రమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు



ఉరవకొండ, మార్చి 19, మనం న్యూస్:

శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఉరవకొండ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపడతామని ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ చందా చంద్రమ్మ, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు తెలిపారు. గత మూడు రోజుల నుంచి శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు మేజర్ పంచాయతీ కార్యాలయంలోని సర్పంచ్ ఛాంబర్ లో సర్పంచ్, ఎంపిపి ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు సమావేశం అయ్యారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్లో చర్చించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.త్రాగునీటి కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు రాకుండా ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేస్తామని చెప్పారు.అదేవిధంగా నింబగల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి ఏ వార్డుకు ఏ రోజున నీటి సరఫరా చేస్తామనేది కూడా వివరాలు తెలుపుతామన్నారు.అయితే రాబోయే ఉగాది పండుగ దృష్ట్యా ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కార్మికులు వెంటనే సమ్మె విరమించాలని వారు విజ్ఞప్తి చేశారు.మీ కోరికలు న్యాయమైనవేనని అయితే పండుగ సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు.ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్ తోనూ కార్మికులు చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మేము కూడా మా నాయకులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ద్వారా మీ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.కావున వెంటనే సమ్మె విరమించాలని కోరారు.వీరి సమస్యలను ఆసరాగా చేసుకుని కొన్ని రాజకీయ పార్టీలు కార్మికులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు.ఈ ప్రెస్మీట్ లో జేసిఎస్ మండల కన్వీనర్ ఆసిఫ్, మండల కో అప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వార్డు సభ్యులు పద్మావతి, శర్మస్, నాయకులు అన్వర్, ప్రకాష్, ఆటో సీనా, జోగి హనుమంతు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పట్టభద్రుల మాదిరి అలోచించి జనసేన పార్టీని గెలిపించాలి

### జనసేన నాయకుడు మధుసూదన రెడ్డి.



ధర్మవరం. మార్చి 19 మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఏ విదంగా నిర్ణయం తీసుకున్నారో అదే విదంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వై సి పి ని ఓడించి జనసేన పార్టీని గెలిపించాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ విజయవంతం కావడంతో వైసీపీ మంత్రులు,ఎమ్మెల్యేలు ఓర్వలేనితనంతో అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. సీఎం జగన్ రెడ్డి ఢిల్లీకి ఎందుకు వెళ్లారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు.రాష్ట్రంలో వై సి పి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విదానాలను ఆవలంభిస్తోందన్నారు. దీంతో ప్రజలు పూర్తీగా విసిగి పోయారన్నారు.కనుక 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం మంచి నిర్ణయం తీసుకుని పవన్ కళ్యాణ్ ను ఆశీర్వదించాలని అయన కోరారు.

## ప్రమాదంలో గాయపడిన జనసేన కార్యకర్త కు ఆర్థిక చేయూత



చెన్నేకొత్తపల్లి, మార్చి 19, మనం న్యూస్: మండలం లోని గంగినేపల్లి గ్రామానికి చెందిన బోయ వినోద్, నాగార్జున ఇరువురు జనవరి 13వ 2023 తేదీ న ద్విచక్ర వాహనం లో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. జనసేన పార్టీ చెన్నే కొత్తపల్లి మండల అధ్యక్షులు ఇటి కోటి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వీరి ఇరువురిని పరామర్శించి జనసేన పార్టీ కార్యకర్త వినోద్ కు 7వేల రూపాయలు ,నాగార్జున కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన కుటుంబ సభ్యులు రమేష్ ,లోకేష్ రెడ్డి, సాకే నాగరాజు, రాజశేఖర్, కుక్కంటి పవన్ కుమార్ రెడ్డి, పండ్ల నారాయణ, విజయ్కుమార్,జయసింహ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన: అలం



నార్పల, మార్చి 19 (మనం న్యూస్): నార్పల మండలంలోని వెంకటాంపల్లి,గడ్డం నాగేపల్లి, పులసలనూతల పలు గ్రామాల్లో భారీగా కురిసిన వడగండ్ల వర్షానికి అరటి,బొప్పాయి,మొక్కజొన్న, వరి దెబ్బతిన్న పంటలను జిల్లా టీడీపీ నాయకులు అలం వెంకట నరసానాయుడు పరిశీలించారు.దాదాపు కొన్ని వందల ఎకరాల్లో ని చేతికి వచ్చిన పంట పూర్తిగా నెల పాలైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.దెబ్బతిన్న పంట పొలాలను అధికారులు పరిశీలించి రైతులకు నష్ట పరిహారం ఎకరానికి మూడు లక్షల రూపాయల ప్రకారం నష్ట పరిహారం అందజేయాలన్నారు. కరోనా సమయంలో పెట్టుబడి పెట్టి రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఇప్పుడు ధర భాగుంది ఇప్పుడైనా పెట్టుబడి పోయి కాస్తోకూస్తో చేతికి వస్తుందనుకుంటే ఇలా అకాల వర్షం కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు అని ప్రభుత్వం వెంటనే రైతు లను ఆదుకోవాలని ఆలం వెంకట నరసానాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత చంద్రబాబు, పులసలనూతల కాటమయ్య,జగదీష్, కేశేపల్లి నాగేంద్ర,నల్లపరెడ్డిపల్లి గోవర్ధన్,చక్రవర్తి,మహేష్,హరీష్,వడ్డే మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలు



గుత్తి, మార్చి 19, ,మనం న్యూస్: గుత్తి పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట్ శివుడు యాదవ్ అనంతపురం పార్టీ కార్యాలయం నందు విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి డిక్లరేషన్ పత్రం అందుకున్న అనంతరం టిడిపిరాష్ట్రకార్యదర్శి వెంకటశివుడుయాదవ్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి గారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ విజయంతో రాబోయే ఎమ్మెల్యే ఎన్నికలలో తమ సత్తా చాటి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సాఫీగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

### జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి.

### భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ధృవీకరణ పత్రం అందజేత



అనంతపురం, మార్చి 19, మనం న్యూస్ ప్రతినిధి: కడప – అనంతపురము – కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం జిల్లా కలెక్టర్ చాంబర్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్ర నియోజకవర్గం ఎన్నికల్లో గెలిచిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ధృవీకరణ పత్రం (సర్టిఫికెట్ ఆఫ్ ఎలక్షన్)ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం (కడప – అనంతపురము – కర్నూలు) ఎన్నికల పోలింగ్ ఈనెల 13న నిర్వహించడం జరిగిందని, ఈనెల 16న కౌంటింగ్ ప్రక్రియను మొదలుపెట్టి 18వ తేదీ శనివారం రాత్రికి పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వచ్చిన రిజల్ట్ షీట్ ను, జరిగిన కౌంటింగ్ ప్రక్రియపై రిపోర్టును ఎన్నికల కమిషన్ కు పంపడం జరిగిందన్నారు. అక్కడినుండి శనివారం అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో అనుమతి లభించిందన్నారు.పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో టిడిపి మద్దతుతో పోటీ చేసిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి 1,09,781 ఓట్లు రాగా, 7,543 ఓట్ల మెజార్టీతో అయన గెలిచారన్నారు. భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి గెలిచినట్లు డిక్లరేషన్ అందించడం జరిగిందన్నారు. దీంతో కడప – అనంతపురము కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలను పూర్తిచేసి, పోలింగ్, కౌంటింగ్ సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, బి.కే. పార్థసారధి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నించేది నేర్చుకోండి

- అంబేద్కర్ సిద్ధాంతాలు ఆచరించండి
- బహుజనులకు అన్యాయం జరిగితే
- ఎస్ ఎస్ డి ఊరుకోదు
- ఆనాడు సీఎం జగన్ మాట.. నేడు విక్టరీ ప్రసాద్ నోట
- దళిత ఆడబిడ్డలు,భూమి, జోలికొస్తే, దళితులపై దాడులకు దిగితే తిరగబడండి
- రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటే ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో భూస్థాపితం చేస్తాం
- డప్పులు వాయిద్యాల నడుమ ర్యాలీ
- ఆకట్టుకున్న కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు



తిరుపతి, మార్చి 19, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో దళిత గిరిజన బహుజనలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ఊరుకో వద్దు అన్న... అని ఆనాడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట...నేడు తిరుపతిలో జరిగిన సమతా సైనిక్ దళ్ సాంస్కృతిక కళా గర్జన బహిరంగ సభలో జాతీయ కౌన్సిల్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని దళిత బిడ్డల జోలికొస్తే... దళితులపై దాడులకు దిగితే... దళితుల ఆస్తులజోలికొస్తే... తిరగబడండి... ప్రధానంగా కొంతమంది భారత రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటే ఆ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో భూస్థాపితం చేస్తామని విక్టరీ ప్రసాద్సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ఇందిరా మైదానంలో సమతా సైనిక్ దళ్ సాంస్కృతిక కళాగర్జన బహిరంగ సభ సమతా సైనిక్ దళ్ తిరుపతి జిల్లా కమిటీ జిల్లా సమన్వయకర్త చింతమాకుల రెడ్డప్ప, తిరుపతి నియోజకవర్గ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పున్నాక సురేష్, తిరుపతి నియోజకవర్గ కార్యదర్శి ఎన్ రామ్మూర్తి, తిరుపతి నగరం అధ్యక్షులు కాణిపాకం గజపతి, తిరుపతి నగరం కార్యదర్శి కాణిపాకం రాజేష్, తిరుపతి జిల్లా యూత్ కన్వీనర్ కలవకుంట చెన్నకేశవులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు( ఎస్వీయూ ) గండికోట సుబ్రహ్మణ్యం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవి నాగ పిఎస్ మహిళా నేతలు నిర్మల, అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విక్టర్ ప్రసాద్ తో పాటు సమతా సైనిక్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి ఉమామహేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆమూరు సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు సౌత్ ఇండియా ప్రధాన కార్యదర్శి రవీంద్ర బౌద్ధ సౌత్ జోన్ అధ్యక్షులు షాన్ రేంజర్ల రాజేష్ నేషనల్ కన్వీనర్ దిగంబర్ కామ్లే పాపారావు మేడికొండ సునీల్ పనింద్ర బత్తుల నరేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ సంఘ నేతలు భవన్ శ్రేయోభిలాషులు పరవశివం నాగేశ్వరరావు త్యాగరాజులు పలువురు పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ మాట్లాడుతూ 19 24 లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు దళితులకు ఎక్కడైనా అన్యాయం జరిగిన వెంటనే ఈ సమతా సైనిక్ దళ్ సైనికులు ముందుండి ఆ సమస్యను పరిష్కరించి దళిత జాతి బిడ్డలను కవచంలా కాపాడేందుకు సమస్త ఉపయోగపడుతుందన్నారు. ఇంటికొక దళితుడు సమతా సైనిక దళ్లో చేరాలని పిలుపునిచ్చారు. అప్పుడే దళిత జాతికి మేలు జరుగుతుందనిచెప్పారు.తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత డైనమిక్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశానన్నారు. దళితుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకొని వస్తున్న నేపథ్యంలో అన్న ఏపీలో ఎక్కడైనా దళిత గిరిజన బహుజనులకు అన్యాయం జరిగితే నేనున్నా అండగా అని సీఎం జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని ప్రసాద్ స్పష్టం చేశారు. ఎక్కడైనా దళిత బిడ్డలకు అన్యాయం జరిగితే ఊరుకోవద్దని తిరగబడాలని, అప్పుడే దళితులకు న్యాయం జరుగుతుందన్నారు. దళితులకు అన్యాయం జరిగిన చోట దళితుడు ప్రశ్నించాలన్నారు.



తిరుపతి చరిత్రలో ఎస్ ఎస్ డి సాంస్కృతి కళాగర్జన నిలిచిపోతుందని తెలిపారు. కొంతమంది భారత రాజ్యాంగాన్ని మార్చాలని సూచనలు చేస్తున్నారని.. అలా జరిగితే ఆ ప్రభుత్వాలను దళిత జాతి ఐక్యమత్యంతో కలిసి భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగాలకు ప్రతిరూపమన్నారు. అనంతరం పలువురు పెద్దలు దళిత జాతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో కళాకారుల కళాబృందాల ఉనికిని వార సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కళాకారుల సమస్యలను పరిష్కరించే విధంగా సమతా సైనిక్ దళ్ నిరంతరంగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీలను అందుకునే విధంగా ఎస్ ఎస్ డి సమస్త నేతలు, సభ్యులు సైనికులు పనిచేస్తారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగాబాలాజీ కాలనీ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి నగర వీధుల గుండా ఇందిరా మైదానం వరకు జరిగిన ర్యాలీ నగర ప్రజలను ఆకట్టుకుంది. ఈ ర్యాలీలో కళాకారులు కళా బృందాల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు, దళితలు, మహిళా నేతలు మహిళలు యువత సమతా సైనిక్ దళ్ నేతలు సభ్యులు సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు, దళితలు, మహిళా నేతలు మహిళలు యువత సమతా సైనిక్ దళ్ నేతలు సభ్యులు సైనికులు రవీంద్ర బౌద్ధ, దాసరి సువర్ణ రాజు, కళా ప్రసాద్, సుధీర్ కుమార్, రవి శంకర్, పండేటి కిరణ్, నాగిరెడ్డికృష్ణయ్య ఇంద్ర ముని నాగన్న వెంకన్న విశ్వనాధ్ సీనియర్ జర్నలిస్ట్ చిట్టి బాబు, సీనియర్ ఫోటోగ్రాఫర్ రాధాకృష్ణ, శ్రీరామ్ శ్రవణ్ సుందర్ నరేష్ సుధీర్ జ్యోతి మూర్తి సుబ్రహ్మణ్యం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐజేయు జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సీబీ మోహన్ రావు



తిరుపతి మార్చి 19, మనం న్యూస్: ఐజేయు జాతీయ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సీనియర్ జర్నలిస్ట్ సిబి మోహన్ రావు ఎన్నికయ్యారు. చత్తీస్ గడ్ రాష్ట్రంలో రెండు రోజులపాటు జరిగిన జాతీయ ప్లీనరీ సమావేశాల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుగా వివిధ ప్రముఖ దినపత్రికల్లో పని చేసిన సి వి మోహన్ రావు రెండు రోజులపాటు జరిగిన ఐజేయు జాతీయ ప్లీనరీ సమావేశాలకు హాజరయ్యారు. ఐజేయు జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సి బి మోహన్రావుకు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, మాయావి దినపత్రిక ఎడిటర్ కోలా లక్ష్మీపతి, టీవీ మనోహర్, ప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## 23న సద్గురు మునీంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన

రామకుప్పం, మార్చి 18, మనం న్యూస్ :రామకుప్పం మండలం మనేంద్రం గ్రామపంచాయితీ అత్తికుప్పం గ్రామంలో 23 తేదీ గురువారం నూతన ఆలయంలో సద్గురు శ్రీ మునీంద్రస్వామి విగ్రహ ప్రతిస్థాపన జరుగుతుందని ఆలయ ధర్మకర్త తెలిపారు అత్తికుప్పం గ్రామంలో ధర్మకర్తగా ఉన్న బి. వెంకటస్వాములు వారు శ్రీ సద్గురు మునీంద్ర స్వామి ఆశ్రమంలో 1962 శ్రీ బ్రహ్మానందరెడ్డి భారతి స్వామి శ్రీధత్తాత్రేయ స్వామి శిలావిగ్రహాన్ని ప్రతిష్టింపచేసి పూర్వం నుండి నిత్య పూజాలు భజనలు జరుగుతున్నాయి శ్రీ బి.వెంకటస్వాములు వారు మరణించడంతో కుమారులు యథావిదిగా కొనసాగిస్తూ ఇటీవల శ్రీసద్గురు మునీంద్రస్వామి ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మించారు ఈ విగ్రహప్రతిష్టపానకు చుట్టు ప్రక్కల గ్రామాలనుండి తరళి రావాలని పరమహంసకుటుంబ సభ్యులు అహ్వానించారు 23 తేదీ ఆలయంలో విశేషపూజాలు భజనలు జరగడమే కాకుండా తీర్థ అన్నప్రాసాదాలు వితరణ చేయబడుతుందని తెలిపారు

## క్రీడలు మానసిక ఉల్లాసం, ఆరోగ్యాన్ని ఇస్తాయి

- ఫుట్ బాల్ ప్లేయర్స్‌కు బహుమతులు ప్రదానం
- జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై ప్రవీణ్






తిరుపతి ప్రెస్ క్లబ్, మార్చి 19, మనం న్యూస్ : క్రీడలు వల్లా మానసిక ఉల్లాసం ఆరోగ్యం గా క్రీడాకారులు ఉంటారని తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ అన్నారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం జిల్లా ఫుట్ బాల్ లీగ్ మరియు నాకౌట్ టోర్నమెంట్ లో గెలుపొందిన ప్లేయర్స్ కు తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ బహుమతులు ప్రధానం చేశారు. తిరుపతి జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ మరియు తిరుపతి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మరియు తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ సహకారంతో తిరుపతి జిల్లా తిరుపతి జిల్లా ఫుట్ బాల్ లీగ్ మరియు నాకౌట్ టోర్నమెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ని స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ సయ్యద్ సాహెబ్ ప్రారంభించారు. బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ మరియు కార్యదర్శి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌరవ అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు ,. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు వైప్రవీణ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో అవసరమని ప్రతిభ కలిగిన క్రీడాకారులని అడాప్ట్ చేసుకొని వారికి కావలసినటువంటి సౌకర్యాలు అన్నిటినీ కల్పించి క్రీడల్లో రాణించేందుకు ఒలంపిక్ అసోసియేషన్ ఉపయోగపడుతుందని రాష్ట్రంలో ఒక్క డైనమాస్ ఫుట్ బాల్ క్లబ్బు మాత్రమే మాజీ క్రీడాకారులందరూ కలిసి ఫుట్బాల్ క్రీడని ముందుకు తీసుకు వెళ్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి సుధాకర్, శ్రీ ఎం ఆర్ రాజు ,పి చంద్రశేఖర్ ,బి శ్రీనివాసులు, కోచ్ వినోద్, తిమ్మప్ప ,జగదీష్ ,శాలిని వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు ఈ టోర్నమెంటు విజేతగా గవర్నమెంట్ హై స్కూల్ చంద్రగిరి నిలువుగా రన్నర్స్ గా కంబైన్డ్ స్కూల్ రేణిగుంట నిలిచింది బాలికల విభాగంలో విన్నర్స్ గా ఎస్పి జేఎన్ఎంహెచ్ స్కూల్ తిరుపతి రన్నర్స్ గా ఎస్ వి క్యాంపు స్కూల్ నిలిచింది వీరికి ట్రోఫీలతో పాటు పథకాల్ని ఇవ్వడం జరిగింది.

## నేడు వరల్డ్ ఓరల్ హెల్త్ డే డెంటిస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి

- నోటి వ్యాధుల నివారణకు పరిశుభ్రత ఏకైక మార్గం...



చంద్రగిరి, మార్చి 19, మనం న్యూస్ : సోమవారం వరల్డ్ ఓరల్ హెల్త్ డే పురస్కరించుకుని, నోటి వ్యాధుల నివారణకు పరిశుభ్రత ఏకైక మార్గమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు దంత సంరక్షణ పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంలో దంతాలు, చిగుళ్ల పరిరక్షణకు కీలకమన్నారు.

నోటికి సంబంధించిన వ్యాధులు దంత క్షయం, చెడు శ్వాస, టూత్ సెన్సిటివిటి, చిగుళ్ల వ్యాధులు చిగుళ్ల వ్యాధులు, దంతాలపై పలకం, ఓరల్ క్యాన్సర్ వంటివి తీవ్ర ఇబ్బందులకు గురి కావడం, దంత పరిరక్షణకై ప్రతిరోజు రెండు పర్యాయములు బ్రష్ చేయడం. తీపి పదార్థాలు పరిమితంగా తినడం. కూల్ డ్రింక్స్, మద్యపానం, తగ్గించుకోవడం. తప్పనిసరి అన్నారు. కారం, ఘాటు మసాలాలు వినియోగం పరిమితంగా ఉండాలని అన్నారు. కూరగాయలు, పండ్లు తినడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆహారం తీసుకున్న వెంటనే మంచినీళ్లతో నోరును శుభ్రం చేసుకోవాలి, క్రమం తప్పకుండా దంత వైద్యుని సంప్రదించాలన్నారు. అదేవిధంగా నోటి క్యాన్సర్ బారిన పడకుండా ఉండడానికి పొగాకు, మద్యపానం, వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.

## తిరుపతిలో టీడీపీ ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ



తిరుపతి, మార్చి 19, మనం న్యూస్: తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ గారి ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ నాలుగు కాళ్ల మండపం నుంచి బండ్ల వీధి వైపుగా, గ్రూప్ థియేటర్స్ మరియు గాంధీ విగ్రహం సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఎమ్మెల్సీగా గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత రెండవ ప్రాథన్యత ఓటు వేసి విజయాన్ని అందించిన మేధావులైన విద్యావంతులకు పట్టభద్రులకు గెలుపుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. పట్టభద్రులు అందించిన విజయంతో కార్యకర్తలు నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పని చేసి 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలో తీసుకొచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసే వరకు తమ ఉత్సాహాన్ని పోరాటాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మూడు స్థానాలుకు మూడు స్థానాలు తెలుగుదేశం పార్టీని పట్టభద్రులు గెలిపించారు. వైయస్సార్సిపి పార్టీ ఎన్ని దొంగోట్లు చేర్చి అర్హత లేని వ్యక్తులను తీసుకొచ్చి ఎలక్షన్ బూతులు దగ్గర దొంగ ఓట్లు వేయించారు. ఇది ఏమిటని ప్రశ్నిస్తే?

వారిని అక్రమంగా అరెస్టులు చేసి తరలించారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి అబద్దాల జాబ్ క్యాలెండర్ చూసి విసిగిపోయిన పట్టభద్రులు వైయస్సార్సిపి పార్టీకి ఓటు ద్వారా ఓడించి బుద్ధి చెప్పారు. జగన్ రెడ్డి అరాచకాలు ప్రజలు గమనిస్తూ ఉన్నారు 2024లో వైయస్సార్సీపి పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని దానికి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సాక్ష్యం అని తెలియజేస్తున్నాను. తిరుపతి ని యోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ మాట్లా డుతూ.... తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు తో బూతుల్లో జొరబడడం మనం చూసాం. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ బొజ్జల సుధీర్ రెడ్డి , సూళ్లూరుపేట ఇంచార్జ నెలవల సుబ్రహ్మణ్యం, గూడూర్ ఇంచార్జ్ పాశం సునీల్ గారు,వెంకటగిరి ఇంచార్జ కొరుగొండ్ల రామకృష్ణ, సత్యవేడు ఇంచార్జ్ డా. హెలెన్ ,మాజీ మంత్రివర్యులు పర్సా రత్నం, మాజీ శాసనసభ్యులుహేమలత ,కందుకూరు ఇంచార్జ్ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, అనుబంధ కమిటీ నాయకులు, కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మిస్టర్ చాయ్ ప్రారంభోత్సవం!

## - మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి..

రేణిగుంట, మార్చి 19, మనం న్యూస్: రేణిగుంట పట్టణ నడిబొడ్డులోని,అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ టీ షాప్ ను అభిమానులు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషుల నడుమ ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తనయురాలు మండల





ఇంఛార్జి పవిత్ర రెడ్డిఅనంతరం షాప్ యజమానీ మేజర్ చంద్రకాంత్ కు వారి కుటుంబ సభ్యులకు సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా మిస్టర్ చాయ్ యజమాని మేజర్ చంద్రకాంత్ మాట్లాడుతూ అత్యుత్తమ క్వాలిటీతో టీ నీ రేణిగుంట పట్టణవాసులకు అందించడం జరుగుతుందని, అలాగే ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో వెలసిన మిస్టర్ టి ఎంతో ప్రాచుర్యం చెందిందని అందులో భాగంగా రేణిగుంట మండలానికి ఫ్రాన్సిసేజీ తీసుకోవడం జరిగిందని మంచి నాణ్యతతో చక్కటి టీని ప్రజలకు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపిపి హరిప్రసాద్ రెడ్డి,సర్పంచ్ నగేష్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్,సింగిల్ విండో ఛైర్మన్ గణేష్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కో ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా, రాజేంద్ర, రామ్మోహన్, ఆంజనేయులు రెడ్డి, వెంకటరమణ వార్డు మెంబర్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లు చేయకండి



కల్లూరు, మార్చి 19, మనం న్యూస్: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఏ చిన్న పొరపాటు చేసినా వేటు వేయడం ఖాయమని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ శాస్త్రి హెచ్చ రించారు. ఆదివారం ఆయన పులిచెర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల వివిధ మద్యం దుకాణాలను చిత్తూరు ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్ మరియు డిపో ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా ఆయన ఇక్కడి విలేఖరుల తో మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సిబ్బంది చిన్న పొరపాటు కూడా చేయరాదని పొరపాటు చేసిన వారిని గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగిస్తామని అన్నారు. మద్యం సీసాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని ఆయన చెప్పారు.ఆన్లైన్ ఆప్ ద్వారా సిబ్బంది సహాయంతో రికార్డులను మరియు స్టాకు ను కూడా పరిశీలించారు.ఈ తనిఖీల్లో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ లోకానా దం మరియు సూపర్వైజర్ లు పాల్గొన్నారు .

## స్వప్నలోక్ అగ్నిప్రమాదం.. దురదృష్టకరం

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): నిత్యం రద్దీగా ఉండే స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భవనాల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని తెలిపారు. ఆదివారం స్వప్నలోక్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఆయన.. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.''రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి ప్రమాద ఘటనలో పేదలు, అమాయకుల ప్రాణాలు పోతున్నాయి. ప్రమాదాలు సంభవిస్తున్నప్పటికీ ప్రమాదాలకు కారకులైన వారిపై జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రమాదం జరిగినప్పుడు చర్యలు తీసుకుంటామంటున్నారు.. ఆ తర్వాత మర్చిపోతున్నారు. ప్రమాదాల నివారణకు అవసరమైన సామగ్రి కూడా అందుబాటులో ఉండట్లేదు. గోదాములు, స్క్రాప్ దుకాణాలను అధికారులు తనిఖీ చేయట్లేదు. ప్రమాదకరంగా ఉన్న గోదాములను నగర శివారు ప్రాంతాలకు తరలించాలి. రాష్ట్రంలో సిబ్బంది కొరత ఉందని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. ఆ శాఖకు కొత్తగా వచ్చిన పరికరాలను సమకూర్చాలి'' అని కిషన్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం ఆదాయం కోసం అక్రమ భవనాలను క్రమబద్ధీకరిస్తోందని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ఎక్కువ ఆదాయం వస్తోందని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామనే సంస్థల గురించి నిరుద్యోగ యువత తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాంటి సంస్థలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## కేసీఆర్ దళిత ద్రోహి..

- ఆయన హయాంలో దళితులపై పెరిగిన దాడులు
- పేపర్ లీకేజీలతో విద్యార్థులపై తీవ్ర ప్రభావం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్





హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సీఎం కేసీఆర్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ దళిత ద్రోహి అంటూ ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అధికారం చేపట్టిన నాటి నుంచి దళితులపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. అంబేడ్కర్ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులు అర్పించలేదన్నారు. దళిత నియోజకవర్గాల పట్ల కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని బండి సంజయ్ మండిపడ్డారు. కేసీఆర్ పొగిడిన శ్రీలంక, చైనా, పాకిస్థాన్ దేశాల పని అయిపోయిందన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ బిడ్డను కాపాడేందుకు మంత్రివర్గం మొత్తం ఢిల్లీ పోయిందన్న బండి సీఎం మాత్రం రాష్ట్రంలో మహిళలపైన హత్యలు, అత్యాచారాలు జరిగిన పట్టించుకోవడం లేదని బండి సంజయ్ మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ వలన వేలాది మంది స్టూడెంట్స్ రోడ్డున పడ్డారని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మంత్రి కేటీఆర్‌ను మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. దీనిని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కష్టపడి చదివి నష్టపోయిన నిరుద్యోగులకు రూ. లక్ష నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రేపు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజవర్గాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దీక్ష చేస్తామని బండి సంజయ్ తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వల్ల 30 లక్షల మంది విద్యార్థుల బతుకులు సర్వ నాశనం అయ్యాయని బండి సంజయ్ అన్నారు. అప్పులు చేసి కష్టపడి చదువుకున్న పిల్లల జీవితాలపై ఈ ఘటన తీవ్ర ప్రభావం చూపిస్తుందని చెప్పారు. టీఎస్పీఎస్సీ రాజ్యాంగబద్దమైన సంస్థ కదా.. ఎలా కమిషన్‌ను రద్దు చేస్తారని ప్రశ్నించగా.. ఈడీ, సీబీఐ కూడా రాజ్యాంగబద్ధమైన సంస్థలే అని ఆయన సమాధానం ఇచ్చారు. ఈ మేరకు తప్పు చేయప్పుడు ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ ఎందుకు చేయించలేకపోతున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ బోర్డు ఎందుకూ పనికిరాదన్న ఆయన.. పేపర్ లీకేజీ ఘటనలో నిందితురాలిగా ఉన్న రేణుక వాళ్ల అమ్మ బీఆర్ఎస్ సర్పంచ్‌గా ఉన్నారని బండి సంజయ్ ఆరోపించారు.

## ఢిల్లీకి చేరుకున్న కవిత..



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నేడు (మార్చి 20) ఢిల్లీలో ఈడీ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో, సోదరుడు కేటీఆర్‌తో కలిసి కవిత ఆదివారం నాడు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ తరలివెళ్లారు. వారి వెంట బీఆర్ఎస్ ఎంపీ సంతోష్ కూడా ఉన్నారు. కాగా, మహిళను ఈడీ కార్యాలయంలో విచారించడంపై కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, నేటి ఈడీ విచారణకు ఆమె వ్యక్తిగతంగా హాజరవుతారా, లేక తన న్యాయవాదిని పంపిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. అటు, సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ ఈ నెల 24న విచారణకు రానుంది.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

## - వేధింపులే కారణమా..?

మదనపల్లె, మార్చి 19, మనం న్యూస్ క్రైమ్: అనుమానాస్పదస్థితిలో వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మదనపల్లె పట్టణంలో ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె పట్టణంలోని నక్కలదిన్నె తండాకు చెందిన ప్రవీణ్ కుమార్ నాయక్ కు 8 నెలల క్రితం కుప్పం మండలం వీర్నమల తాండాకు చెందిన నందిని (20)తో వివాహమైంది. వారం రోజుల క్రితం ఆమె పుట్టింటికి వెళ్లి రెండు రోజుల క్రితమే అత్తగారింటికి వచ్చింది. అయితే ఆదివారం సాయంత్రం ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని





ఆత్మహత్య చేసుకుంది. కూలీపనుల నుంచి వచ్చిన భర్త ప్రవీణ్ కుమార్ గుర్తించి కేకలేయడంతో స్థానికులు వచ్చి ఒకటోపట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఒకటోపట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ మోహన్ లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలు ఆత్మహత్య చేసుకున్న తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. కట్నం తేవాలని భర్త, అత్తింటి వారు వేధించేవారని ఈ నేపథ్యంలో వారం రోజుల క్రితం నందిని స్వగ్రామానికి వెళ్లి వచ్చిందని మృతురాలి పెద్దమ్మ తెలిపారు. డబ్బు తెస్తే ఒక విధంగా తేకుంటే మరో విధంగా చూసేవారని ఆమె పోలీసులకు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రి మార్చురికి తరలించారు.

# గణితాన్ని చాకచక్యంగా ప్రదర్శిస్తున్న ఇన్‌ఫ్యాంట్ జీసస్ హైస్కూల్లో విద్యార్థులు

రేణిగుంట, మార్చి 19, మనం న్యూస్ ప్రతినిధి: నిధి ధరణి అబాకస్ వారి ఆధ్వర్యంలో రేణిగుంట పాత చెక్పోస్ట్ లోని ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్లో ఆదివారం అబాకస్ శిక్షణ మొదటి విడతలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మెడల్స్,బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ సైమన్ గుడిమి, ఫాదర్ సుసైనాదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్ ఫర్డ్ ప్రేమ్ చంద్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ముందుగా అబాకాస్ డైరెక్టర్ రవికుమార్ డైమాన్ స్టేషన్ నిర్వహించి విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. విద్యార్థులు 100,1000,99,999 గణితాలను క్షణాల్లో చెప్పి అబ్బురపరిచారు. క్యాలిక్యులేటర్ కన్నా వేగంతో



విద్యార్థులు గణితాలు చెప్పడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సైమన్ గుడిమి మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో మా పాఠశాలలో అబాకాస్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.శిక్షణలో మొదటి విడత పూర్తయ్యేసరికి విద్యార్థుల ప్రతిభ అమోఘంగా ఉందని కొనియాడారు.అబాకస్ శిక్షణ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అబాక శిక్షణ తరగతులు విద్యార్థుల భవిష్యత్తులకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత సౌజన్య శ్రీలత పోటీత్వం పెరుగుతాయన్నారు. అబాకస్ శిక్షణతో గణిత సమస్యలను సులభంగా విద్యార్థులు పరిష్కరించగలుగుతారన్నారు. ప్రతి పాఠశాలలో అబాకస్ శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధరణి అబాకస్ చైర్మన్ లావణ్య,ఇన్చార్జిలు మహేష్,లావణ్య,చరణ్, సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సినీనటుడు మోహన్ బాబుకు మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు

చంద్రగిరి, మార్చి 19, మనం న్యూస్ : సినీనటుడు, మాజీ రాజ్యసభ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు జన్మదినంను పురస్కరించుకుని యువనేత, తిరుపతి రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. ఆదివారం మోహన్ బాబు యూనివర్సిటీ నందు జరిగిన జన్మదిన వేడుకలకు హాజరైన మోహిత్ రెడ్డి మోహన్ బాబుకు పుష్ప గుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమల శ్రీవారి ఆలయం నుంచి వచ్చిన తీర్థ ప్రసాదాలను అందించి నిండు నూరేళ్ల జీవితం సుఖంగా గడపాలని కోరుకున్నారు. అనంతరం ఇటీవల వివాహం చేసుకున్న మంచు



మనోజ్, మౌనిక దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కళాశాలలో ఉన్న శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థల సీఈఓ మంచు విష్ణును కలసిన మోహిత్ రెడ్డి కొంత సమయం ఏకాంతంగా కూర్చుని ఎంతో ప్రేమగా మాట్లాడుకున్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కోకొల్లలుగా పేపర్ లీకేజీలు

- మంత్రి గంగుల కమలాకర్



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కోకొల్లలుగా పేపర్ లీకేజీలు అవుతున్నా అక్కడి ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఎందుకు రాజీనామాలు చేయడం లేదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతిపక్ష నేతలు నిరుద్యోగుల్లో భయందోళనలు కలిగిస్తూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయని ఆరోపించారు.2017లో యూపీఎస్సీ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ జాయ్సా జాయ్ అనే మహిళను హైదరాబాద్‌లో అరెస్టు చేశారని, ఆ సమయంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోలేదని ప్రశ్నించారు. గుజరాత్, కర్నాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లీకులు, ఉద్యోగాలు అమ్ముకోవడం సర్వసాధారణమైందని విమర్శించారు. స్కాంలకు పెట్టింది పేరే కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. రోశయ్య హయాంలో ఏపీపీఎస్సీ సభ్యున్ని అరెస్ట్ చేస్తే నాటి మంత్రులు రాజీనామా చేసిందా అని ప్రశ్నించారు.టీఎస్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థ అని ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 37వేల ఉద్యోగాల నియమకాలు చేపడితే ఎక్కడా చిన్న ఆరోపణలు రాలేదని వెల్లడించారు. ఇద్దరు వ్యక్తుల తప్పుకు కేటీఆర్ పేషీకి ఏం సంబంధమని అన్నారు. ప్రతిపక్షాలకు సోయి లేక ముందే ఈనెల 12న విషయం తెలియగానే సిట్ ఏర్పాటు చేసి నిందితులను ప్రభుత్వం అరెస్ట్ చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో తెలంగాణ యువతకు ఎలాంటి అన్యాయం జరగకూడదనే మంత్రి కేటీఆర్ యువతకు నిన్న భరోసా కల్పించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను ఎవరూ నమ్మొద్దని కోరారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఎమ్మెల్సీలు భానుప్రసాద్, ఎల్.రమణ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డివి దొంగ మాటలు.. తనతో ఉన్నవాళ్లు కూడా దొంగలు

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): రేవంత్ రెడ్డివి అన్నీ దొంగ మాటలు, ఆయన వెంట ఉన్న వాళ్లందరూ దొంగలు అంటూ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం కట్టించిన ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కాంగ్రెస్ కట్టించిన 10 ఇళ్లతో సమానం అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోదీ ప్రభుత్వం మాటలు తప్పా.. రూపాయి సాయం లేదన్నారు. బాల్కొండలో కట్టిన ప్రతి డబుల్ బెడ్రూం ఇల్లు కేసిఆర్ ఇచ్చిన పైసలతో కట్టిందే అన్నారు. ప్రధాని కిసాన్ సమ్మాన్ యోజన పథకం ప్రారంభంలో నిజామాబాద్ జిల్లాలోఎంత మందికి వచ్చిందని, ఇప్పుడు ఎంత మందికి వస్తుందని ఎంపి అర్వింద్ సమాధానం చెప్పాలి..? ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులవి అన్ని అబద్ధపు మాటలు, అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ పాలన వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యులు అరిగోస పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని ఆయన బిడ్డ కవితమ్మను కేసుల పేరుతో వేధిస్తున్నారని నిప్పులు చెరిగారు. లక్షల కోట్లు దోచుకున్న మోదీ దోస్త్ అదానీ మీద విచారణ చేయాలని పార్లమెంట్లో ప్రతి ఎంపీ ప్రశ్నిస్తున్నాడని తెలిపారు. ఎల్ఐసీ, ఎస్బీఐలో ప్రజల డబ్బులు మాయం చేసిన అదానీ మీద విచారణ చేయరు కానీ, సంబంధంలేని కేసులో కవితమ్మను విచారణ చేస్తున్నరని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.


## మరో రెండు రోజులు వానలు.. పలు జిల్లాలకు భారీ వర్ష సూచన



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): రాష్ట్రంలో మరో రెండురోజులు వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం సాయం నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.అలాగే పలు చోట్ల ఉరుములు, మెరుపలతో వర్షాలు పడుతాయని చెప్పింది. అలాగే సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు సైతం పలుచోట్ల అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇవాళ ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురిసింది. అత్యధికంగా ములుగు జిల్లా వెంకటాపురంలో 156 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే కరీంనగర్, పెద్దపల్లి, మెదక్, సిద్ధిపేట, హన్మకొండ, వరంగల్, కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి.

## జగిత్యాల ఖిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

**-జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్**



జగిత్యాల మార్చి19 (మనం న్యూస్) జగిత్యాల ఖిల్లా'ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సమాలోచనలుచేస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్ చెప్పారు.జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాష ఆదేశాల మేరకు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మందా మకరంద్‌తో మున్సిపల్, అటవీ, పురావస్తు శాఖ, సమాచార అధికారులతో కలిసి ఆదివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఖిల్లా ప్రత్యేకత స్థానికులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖిల్లా లోని ముఖ్య ప్రదేశాలు, వాటి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు .పురావస్తు శాఖ నిబంధన మేరకు పర్యాటకుల ఆకర్షించేలా ఎట్లా అభివృద్ధి చేయాలో అనే అంశాల పై అధికారులతో చర్చించారు.జగిత్యాల కోటను మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, మున్సిపల్, పురావస్తు శాఖ ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, సమన్వయంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేసి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## భద్రాద్రిలో వైభవంగా పుష్కర తీర్థ జలాల శోభాయాత్ర



భద్రాచలం ,మార్చి 19 (మనం న్యూస్ ) : భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈ నెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకమునకు అవసరమైన దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పుణ్య జలాలను భద్రాచలం అర్చక వైదిక కమిటీ సేకరించింది. 9 మంది అర్చక , వైదిక సిబ్బంది రెండు తెలుగు రాష్ట్రాల తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న 12 పుణ్య నదీ జలాలు, 12 పుష్కరిణిల జలాలు, సముద్ర జలాలు తీర్థాన్ని సేకరించి భద్రాచలం చేరుకుంది. ఈ సందర్భంగా ఆదివారం పుష్కర నది జలాలకు ప్రత్యేక పూజలు చేసి, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ పూజలు చేసి శోభాయాత్ర నిర్వహించారు.

# రైతులను ముంచేసిన వర్షం..

- పలు జిల్లాల్లో తీవ్ర పంట నష్టం
- కల్లాల్లోని మిర్చి, పసుపు పంటలు నీళ్ల పాలు
- రాష్ట్రవ్యాప్తంగా దంచికొడుతున్న వానలు
- మరో రెండు రోజుల పాటు వానలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. గత నెల రోజులుగా తన ప్రతాపాన్ని చూపించిన భానుడు.. వరుణ దేవుడు పలకరించడంతో కాస్త చల్లబడ్డాడు. గత రెండు రోజులుగా విస్తారంగా పడుతున్న వర్షాలకు రోడ్లు, డ్రైనేజీల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. కుండపోతగా పడిన వర్షాలకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో కొందరికి ఎంతో హాయిగా ఉన్నా.. కొందరు నిరాశ్రేయులు అవగా, అకాల వర్షాలకు తోడు వడగళ్లతో ఎంతోమంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఏకధాటిగా గంట పాటు గులకరాళ్ల సైజులో వడగండ్లు పడి వరి పంటలు, తోటలు దెబ్బతిన్నాయి. బలమైన ఈదురు గాలులు వీచి పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. పొట్ట దశలో ఉన్న వరి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం, గణపురం మండల కేంద్రంలో వడగండ్ల వర్షం కురిసింది. దీంతో రహదారిపై రాళ్లు కుప్పలుకుప్పలుగా పడ్డాయి. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో పెంకుటిండ్లు, వరి పంటలు దెబ్బతిన్నాయి. జనగామ జిల్లాలోని పలు ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. రాత్రి కురిసిన గాలి వానకి గ్రేటర్ వరంగల్ పలు రేకుల ఇండ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. కరిమాబాద్, ఖిలా వరంగల్ లో ఇంటి పైన వేసిన రేకులు కొట్టుకొని పోవడం జనం ఇబ్బందులు పడ్డారు.వరంగల్ జిల్లాలో గత రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో నర్సంపేట నియోజకవర్గం లోని ఖానాపురం నెక్కొండ నర్సంపేట నల్లబెల్లి దుగ్గొండి, చెన్నారావుపేట మండలాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగింది. వడగళ్ల వానకు మొక్కజొన్న తో పాటు వరి, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి, గ్రామాల్లోని రేకుల ఇళ్లు ధ్వంసం అయ్యాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని చిన్న ఎల్లాపురం సమీపంలోని హాము తండాలో గత రాత్రి వడగళ్ల వాన పడుతుండగా ఓ ఇంట్లో తలదాచుకున్న ఇద్దరు రైతులపై చెట్టు కూలడంతో ధరం సోది శంకర అనే రైతు అక్కడికక్కడే మృతి చెందగా మరో రైతు జర్పుల కిరియకు తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. మహబూబాబాద్ డివిజన్లోని గంగారం, కొత్తగూడ, గూడూరు మండలాల్లో మొక్కజొన్నతో పాటు మిరప, వరిచేలు దెబ్బతిన్నాయి.కరీంనగర్ జిల్లా జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండల్లాలో శనివారం రాత్రి వడగండ్ల వాన కురియడంతో మిర్చిపంట,మొక్కజొన్న, వరి, పంటలు మొత్తం నేలకొరిగాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే టైమ్ లో వడగండ్ల వర్షంతో భారీగా నష్టం వచ్చిందని తెలిపారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే లక్షల్లో పెట్టుబడి పెట్టి నష్ట పోతున్నామని రైతులు లబోదిబోమంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా రైతే రాజు అంటున్నారు. కానీ రైతులకు నష్టం జరిగితే ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోక పోవడం శోచనీయమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ లో అకాల వర్షానికి 30 గొర్రెలు మృతి చెందారు. సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిలిందని గొర్రెల కాపరులు ఆందోళన చెందుతున్నారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలో వరుణుడి బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులుతో కూడిన వర్షంతో భారీగా పంట నష్టం వాటిల్లింది. పలు ప్రాంతాల్లో కల్లాల్లో మిర్చి తడిసి ముద్దయ్యాయి. వర్షానికి తడిసి మిరప నాణ్యత కోల్పోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం, బుర్గంపహాడ్ లలో బారి వర్షాలకు మొక్క జొన్న, మిర్చి పంటలు దెబ్బ తిన్నాయి. భద్రాచలంలో శ్రీరామ నవమి వేడుకల ఏర్పాట్లకు అంతరాయం ఏర్పడింది. చలువ పందిళ్ళు వేయటానికి ఇబ్బంది ఎదురైంది. ఇల్లందు సింగరేణి ఏరియాలో అకాల వర్షంతో బొగ్గు ఉత్పత్తి తగ్గింది. ఇల్లందు ఉపరితల గని, కోయగూడెం ఉపరితల గనిలో 6 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. నిలిచిన 20 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు చేపట్టారు. ఇల్లందు ఉపరితల గని ప్రాంతంలో 64.38 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.ఉమ్మడి మెదక్ జిల్లాలో వేల ఎకరాల్లో పంట నష్టం. సంగారెడ్డి జిల్లాలో చేతికొచ్చిన పంట నెలపాలైంది. సుమారు 2 వేల ఎకరాల్లో మొక్కజొన్న, జొన్న, శనగ, ఆలు, మామిడి, బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లింది. మెదక్ జిల్లాలో పలు చోట్ల మొక్కజొన్న పంట నెలకొరిగాయి. సిద్దిపేట జిల్లా తొగుటలో పొద్దు తిరుగుడు పంటకి తీవ్ర నష్టం వాటిల్లింది.జగిత్యాల జిల్లా రాత్రి జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్ మండలాల్లో మొక్కజొన్న నేల వాలింది. కల్లాల్లో పసుపు తడిసి ముద్దైంది. రైతులు లబోదిబోమంటున్నారు. జిల్లావ్యాప్తంగా 4000 ఎకరాల్లో నేల వాలిన మొక్కజొన్న, కల్లాల్లో తడిసిన సుమారు 5 క్వింటాల్ల పసుపుకొమ్ములు. పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకుంటున్నారు.నిజమాబాద్ జిల్లాలో వడగండ్ల వర్షం పంటకు నష్టం వాటిల్లింది. బీర్కూర్, మేనూరు, నర్సాపూర్, రామారెడ్డి, మోస్రా, జుక్కల్, నస్రుల్లా బాద్, ముగ్దుపూర్ లో వడగండ్ల వాన భీభత్సం సృష్టించింది. 200 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ. మాలాపల్లిలో పిడుగుపాటుకు ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత గురయ్యారు. మార్కెట్ లో పసుపు బస్తాలు తడిసి ముద్దయ్యాయి. కోత దశ లో ఉన్న పంటలకు అకాల వర్షంతో తీవ్ర నష్టానికి గురిచేసింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అకాల వర్షాలు రైతుల పంటలను దెబ్బతీసాయి. నిన్న పలు చోట్ల వడగళ్ల వాన, రాత్రి బోథ్ , కడెం ఇచ్చోడ మండలాల్లో భారిగా వడగళ్ళకు మొక్క జొన్న పంట, గోధుమ, నువ్వు పంటలకు నేలవాలాయి దీంతో తీవ్ర నష్టం వచ్చిందని రైతులు వాపోతున్నారు. పలు మండలాల్లో రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురియడంతో.. అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కనికరించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అన్నదాతకు అండగా నిలవండి..

- అకాల వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయం
- పంట నష్టంపై ఎలాంటి ప్రకటన రాకపోవడం ఘోరం
- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ లేఖ



హైదరాబాద్, మార్చి 19 (మనం న్యూస్): రాష్ట్రంలో అకాల వర్షంతో రైతాంగం అతలాకుతలం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రాజకీయం చేస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని అన్నదాతకు అపార నష్టం వాటిల్లిన తెలంగాణ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పెట్టుబడి వరద పాలు కావడంతో రైతులు లబోదిబోమంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. టమాట, మిర్చి, మొక్క జొన్న, పొద్దుతిరుగుడు, శనగా, కూరగాయలు, మామిడి, తదితర పంటలకు తీవ్ర నష్టం సంభవించింద న్నారు. పంట నష్టంపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంపై రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సాగు ఖర్చులు పెరిగాయని ప్రభుత్వం నుంచి ఎటువంటి చేయుత లేని పరిస్థితుల్లో ఆకాల వర్షం సృష్టించిన బీభత్సం మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా రైతుల పరిస్థితి మారిందన్నారు.గతంలో కేంద్ర, రాష్ట్ర బృందాలు పర్యటించి పంట నష్టం చూసేవని కానీ ప్రస్తుతం రాష్ట్రంలో పంటల బీమా పథకం కూడా లేకుండా చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తక్షణమే పంట నష్టం అంచనా వేసి ఎరానికి రూ. 15 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే సీజన్ నుంచి ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేసి తక్షణమే రూ. లక్ష రైతు రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**2016 గ్రూప్-1 ఫలితాల్లోనూ అక్రమాలు**

గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 100 మార్కులు దాటిన వారిని విచారించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. లీకేజీ వ్యవహారంలో అధికారిణి శంకరలక్ష్మి పాత్ర ఏంటనేది బయటపెట్టాలన్నారు. ఈ పేపర్ లీకేజీ వ్యవహారం మొత్తాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడారు. పెద్దల పేర్లు చెబితే ఎన్‌కౌంటర్ చేస్తామని రిమాండ్‌లో ఉన్న నిందితులను బెదిరించారని రేవంత్ ఆరోపించారు. టీఎస్పీఎస్సీలోని ఉద్యోగులకు పరీక్షలు రాసే అర్హత లేదని.. అలాంటప్పుడు కమిషన్‌లో పనిచేస్తోన్న 20 మంది పరీక్షలు ఎలా రాశారని ఆయన ప్రశ్నించారు. గతంలో కమిషన్‌లో పని చేసిన ఓ ఉద్యోగి గ్రూప్-1కు ఎంపికయ్యారని ఈ సందర్భంగా రేవంత్ తెలిపారు.''పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగకుండానే కేవలం ఇద్దరు మాత్రమే తప్పు చేశారని మంత్రి కేటీఆర్ ఎలా చెబుతారు? గ్రూప్-1 పేపర్ లీకేజీలో కేటీఆర్ పీఏది కీలకపాత్ర. ఈ కేసులో నిందితుడు రాజశేఖర్ రెడ్డితో అతనికి సంబంధం ఉంది. వారిద్దరిదీ పక్కపక్క గ్రామాలే. అతను చెబితేనే రాజశేఖర్ రెడ్డికి కేటీఆర్ ఉద్యోగమిచ్చారు. మల్యాల మండలంలో 100 మందికి వందకుపైగా మార్కులు వచ్చాయి. 2016 గ్రూప్-1 ఫలితాల్లోనూ అక్రమాలు జరిగాయి. అమెరికా నుంచి వచ్చి నేరుగా గ్రూప్-1 రాసిన అమ్మాయికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. టీఎస్పీఎస్సీ ఉద్యోగికి 4వ ర్యాంక్ వచ్చింది. వారిద్దరికీ ఎవరి వల్ల ఉద్యోగాలు వచ్చాయో తేల్చాలి. గ్రూప్-2లో ఒకే చోట పరీక్ష రాసిన 25 మందికి ఉద్యోగాలొచ్చాయి. మొత్తంగా కేటీఆర్ ఆఫీస్ నుంచే లీకేజీ వ్యవహారం నడిచింది. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో రేపు వాదనలు వినిపిస్తాం'' అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## భారీ వర్షాలకు తడిసి ముద్దయిన మిర్చి





డోర్నకల్, మార్చి 19 (మనం న్యూస్): ఆరు కాలం కష్టపడి ఎండనక వాననక రాత్రి అనకా పగలనకా పండించిన పంట అకాల వర్షానికి తడిసి ముద్దయిపోయింది .సంవత్సరం మొత్తం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే టైంకి ఇలా అకాల వర్షానికి తడిసి రైతు కంట రైతు కంట కన్నీరు మిగిల్చింది. మండుటెండలకు భారీ వర్షాలు కురవడం ఒకవైపు ఉపశ మనం పొందిన ప్రజలు మరోవైపు రైతుల కళ్ళల్లో కన్నీరు మిగిలింది. డోర్నకల్ మండలంలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కల్లాలలో ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయింది. తడిసిన మిర్చి చూపిస్తూ రైతులు కన్నీరు మున్నీరయ్యారు. సంవత్సరం పొడవున కష్టపడి పండించిన పంట చివరికి వచ్చేసరికి నీళ్ల పాలయిపోయిందని కన్నీరు పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతమని ఆదుకోవాలనితడిసిన మిర్చిని రాష్ట్రప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు ఈ వర్షాలు రైతుల పాలిట శాపం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పెట్టిన పెట్టుబడులు రాకుండా ఉన్నాయని కన్నీటి పర్యంతమయ్యారు.

## అకాల వర్షానికి మామిడి, వరి పంటలు పూర్తిగా నష్టం



అన్నపురెడ్డిపల్లి మార్చి 19 (మనం న్యూస్ ): రెండు రోజుల నుండి కురిసిన వర్షాలకు మండల పరిధిలోని రాజాపురం, యర్రగుంట, జానకీపురం, అబ్బుగూడెం, పెట్లం గ్రామాలలోని మామిడి, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆందోళనల వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి దాదాపుగా ఐదు నుంచి ఆరు బస్తాల ఒడ్లు రాలి ఉంటాయని రైతులు చెప్పారు. మామిడి పూత పిందె దశలో వుండడంతో ఈదురు గాలులకు పూర్తిగా నేలపాలయ్యాయి. ఇకనైనా వ్యవసాయ శాఖ,ఇతర శాఖ అధికారులు వెంటనే స్పందించి పంటను పరిశీలించి నష్టాపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# వడగళ్ల వానతో భారీ పంట నష్టం

- కంటతడిపెడుతున్న రైతులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు
- అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలి





వీణవంక,మార్చి19(మనంన్యూస్):మండలంలో శనివారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానతో రైతులకు భారీ నష్టం సంభవించింది. ఈదురు గాలులకు మొక్కజొన్నపంటలు నామరూపాలు లేకుండా పోయాయి. అలాగే చల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ తీగలపై తాటిచెట్టుకొమ్మలు పడడం వల్ల అనేక గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. హిమ్మత్‌నగర్, కొండపాక గ్రామాలలో వడగళ్ల వర్షం తీవ్రతకు ఇంటి పై కప్పులుగా ఉన్న సిమెంట్ రేకులు పగిలి ఇండ్లలోకి నీరు చేరింది. సుమారు 300గ్రాములు మేర బరువు ఉన్న వడగళ్లు పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రాళ్లవానకు పలువురికి గాయాలు అయ్యాయి. పలు గ్రామాలలో కొందరి ఇండ్లు నేలమట్టమయ్యాయి. అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. వరిపొలాలు వానదెబ్బకు చేతికి రాకుండా పోయాయి. ఆలస్యంగా వరి నాట్లు వేసిన రైతులు వర్షం వల్ల పంటకు రాబోయే తెగుళ్ల గూర్చి ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే వరి పంటకు ఆశించిన మొగిపురుగును అంతం చేయడానికి ఎకరానికి 4వేల రూపాయలు పురుగుమందుల కోసం ఖర్చు చేశామని రైతులు వాపోయారు. కురిసిన వడగళ్లవానకు ఇంటి ఆరుబయట పెట్టిన కారు ల అద్దాలు పగిలిపోయాయి. దాదాపు మండలంలో అన్ని గ్రామాలలోని రైతులకు పంట నష్టం వాటిల్లింది. రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు సకాలంలో స్పందించి ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

# టీమిండియా ఘోర పరాజయం..

## విశాఖ వన్డేలో ఆసీస్ విశ్వరూపం



విశాఖపట్నం: ఆస్ట్రేలియా పేస్ ధాటికి సగం ఓవర్లు ఆడేందుకూ టీమ్‌ఇండియా కష్టపడిన పిచ్‌పైనే ఆసీస్ విశ్వరూపం చూపించింది. విశాఖ వేదికగా జరిగిన రెండో వన్డేలో రోహిత్ సేన విధించిన 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం 11 ఓవర్లలోనే ఛేదించింది. సిక్సులు, ఫోర్లతో చెలరేగుతూ వికెట్ పడకుండా ఓపెనర్లు ట్రావిస్ హెడ్ (51), మార్ష్ (66) పని పూర్తి చేశారు. ఈ విజయంతో ఆసీస్ 1-1తో సిరీస్‌ను సమం చేసి టైటిల్ రేసులో నిలిచింది. ఇక చెన్నై వేదికగా జరిగే చివరిదైన మూడో మ్యాచ్ సిరీస్ విజేతను తేల్చనుంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ 117 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ స్టార్క్, సీన్ అబాట్, ఎల్లీస్ పేస్ అటాక్ ముందు భారత బ్యాటింగ్ ఆర్డర్ వెలవెలబోయింది. విరాట్ కోహ్లీ (31), అక్షర్ పటేల్ (29) ఆ కాస్త రాణించడంతో.. భారత్ స్కోరు వంద పరుగులైనా దాటగలిగింది. శుభ్మన్ గిల్, సూర్య కుమార్ యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్ డకౌట్లు కాగా.. కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, కుల్దీప్ యాదవ్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 5 వికెట్లతో విజృంభించగా.. సీన్ అబాట్ 3, ఎల్లీస్ 2 వికెట్లు పడగొట్టాడు.ఇక 118 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా బరిలోకి దిగినప్పుడు.. ప్రత్యర్థి బౌలర్ల తరహాలోనే ఇండియన్ బౌలర్లు కూడా విశ్వరూపం చూపిస్తారని మొదట్లో అనుకున్నారు. తీరా చూస్తే.. ఓపెనర్లే లక్ష్యాన్ని బాదేశారు. ఎడాపెడా బౌండరీల వర్షం కురిపించి.. 121 పరుగుల భాగస్వామ్యం జోడించి, తమ జట్టుని గెలిపించుకున్నారు. దీన్ని బట్టి.. పిచ్ ప్రభావం ఏమీ లేదని, భారత బ్యాటర్లే చేతులెత్తేశారని తేలిపోయింది. ఆస్ట్రేలియా ఈ అద్భుతమైన విజయం సాధించడంతో.. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ 1-1తో సమం అయ్యింది. ఇక చివరిదైన మూడో వన్డే ఈనెల 22న చెన్నైలో జరగనుంది. మరి, ఆ మ్యాచ్‌లో మన భారతీయులు ఎలా రాణిస్తారో చూడాలి.

## వరల్డ్ కప్‌కు సూర్య డౌటే..?



న్యూఢిల్లీ: టీమిండియా స్టార్ బ్యాటర్, టీ20 ఫార్మాట్‌లో వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్ వన్డేలలో మాత్రం తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. టీ20లలో రాణించడంతో అతడికి వన్డే జట్టులో వరుసగా అవకాశాలు దక్కించుకుంటున్నా ఈ ఫార్మాట్‌లో అతడి ఆట మాత్రం స్థాయికి తగ్గట్టుగా లేదు. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవస్కర్ ట్రోఫీలో భాగంగా టెస్టు జట్టులో చోటు దక్కించుకున్న సూర్య-నాగ్ పూర్ టెస్టులో విఫలమయ్యాడు.. తాజాగా అదే ఆసీస్ సిరీస్ లోనే దారుణ ప్రదర్శనలతో విమర్శల పాలవుతున్నాడు.ఆసీస్‌తో వాంఖడే వేదికగా జరిగిన తొలి వన్డేతో పాటు తాజాగా విశాఖపట్నంలో జరుగుతున్న రెండో వన్డేలో కూడా సూర్య డకౌట్ అయి తీవ్ర నిరాశపరిచాడు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఆటగాడు వసీం జాఫర్ సూర్యపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సూర్య ఇదే ఆట ఆడితే అతడు ఈ ఏడాది జరిగే వన్డే వరల్ కప్ జట్టులో స్థానం దక్కించుకోవడం కష్టమేనని చెప్పారు. అసలే భారత్ కు ఈ వన్డే సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచ్‌లు లేవు అని తెలిపాడు. రాబోయే వన్డేలో కూడా విఫలమైతే అతను వన్డే వరల్డ్ కప్ టీమ్‌లో ఉండటం అనుమానమే అని చెప్పాడు.కాగా తొలి వన్డేలో ఆసీస్ గెలిచే అవకాశాలున్నా ఆ జట్టు కీలక బౌలర్ స్టార్క్ కు సహకారం అందించే బౌలర్లు లేక కంగారూలు ఓడిపోయారని జాఫర్ అన్నారు. పిచ్ బౌలర్లకు అనుకూలంగా ఉందని అందుకే పరుగులు రాకపోవడం గగడనమైందని వసీం జాఫర్ అన్నారు. బంతి స్వింగ్ అవడంతో లెఫ్టార్మ్ పేసర్ అయిన స్టార్క్ కు వికెట్లు దక్కాయని.. అతడికి సహకారం అందించుంటే మ్యాచ్ ఫలితం మరో విధంగా ఉండేదని జాఫర్ తెలిపాడు.

## పక్షిలా గాల్లోకి ఎగిరిన స్మిత్.. సింగిల్ హ్యాండ్‌తో క్యాచ్



విశాఖపట్నం: విశాఖపట్నంలోని వైఎస్ఆర్ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండో వన్డేలో ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. పక్షిలా ఈజీగా గాల్లోకి ఎగురుతూ ఒంటిచేత్తో అందుకున్న ఈ డైవింగ్ క్యాచ్‌ను క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు క్యాచ్ ఆఫ్ ద సెంచరీగా అభివర్ణిస్తున్నారు. భారత ఇన్నింగ్స్ 9.2 ఓవర్‌లో సీన్ అబాట్ బౌలింగ్ చేస్తుండగా ఫస్ట్ స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న స్టీవ్ స్మిత్ సెన్సేషనల్ క్యాచ్ పట్టడంతో హార్థిక్ పాండ్యా(1) పెవిలియన్‌కు తిరుగు పయనం అయ్యాడు. వాస్తవానికి ఈ క్యాచ్ సెకెండ్ స్లిప్ ఫీల్డర్ అందుకోవడం కూడా కష్టమే.. అలాంటిది స్టీవ్ స్మిత్ సూపర్ మ్యాచ్‌లా గాల్లోకి ఎగురుతూ కళ్లు చెదిరే డైవింగ్ క్యాచ్ అందుకుని యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఔరా అనిపించాడు. స్మిత్‌కు ఇలాంటి ఫీల్డింగ్ విన్యాసాలు కొత్త కానప్పటికీ, ఈ క్యాచ్ మాత్రం అతనికి జీవితాంతం గుర్తుండిపోతుంది. స్మిత్ సెన్సేషనల్ క్యాచ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తోంది. ఇది చూసి స్మిత్‌ను విమర్శించే వారు సైతం అతన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నారు. ఇదిలా ఉంటే ఆసీస్‌తో రెండో వన్డేలో భారత్ జట్టు 117 పరుగులకే ఆలౌట్ అయింది. కేవలం 26 ఓవర్లు ఆడిన టీమిండియా కుప్పకూలింది. సూర్యకుమార్ యాదవ్, శుభ్ మన్ గిల్, మహ్మద్ షమీ డకౌట్లు కావడంతో పాటు రోహిత్ శర్మ(13), కేఎ రాహల్(9), హార్థిక్ పాండ్యా(1), జడేజా(160 దారుణంగా విఫలమయ్యారు. విరాట్ కోహ్లీ (31)తో పాటు చివరలో అక్షర్ పటేల్ 29 పరుగులు చేయడంతో టీమిండియాను 117 పరుగులు అయిన చేసింది. సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్ 2.4 ఓవర్లలో 23 పరుగులు చేసింది. క్రీజులో మిచేల్ మార్ష్ (9), ట్రావీస్ హెడ్ (10) ఉన్నారు.

## టీమ్ ఇండియా స్టార్లకు పేర్లు పెట్టిన నాని..





విశాఖపట్నం: 'ధరణి' అవతారం ఎత్తి ఈ నెల 30న థియేటర్లలో సందడి చేయడానికి రాబోతున్నాడు నాని. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన 'దసరా' సినిమా ఆ రోజే వస్తోంది మరి. ఈ సినిమా ప్రచారంలో భాగంగా నాని ఆదివారం విశాఖపట్నం వచ్చాడు. భారత్, ఆస్ట్రేలియా రెండో వన్డే ప్రారంభానికి ముందు కాసేపు సందడి చేశాడు. మాజీ క్రికెటర్లు సునీల్ గావస్కర్, ఎమ్మెస్కే ప్రసాద్, ఆరోన్ ఫించ్‌తో మాట్లాడాడు. ఈ క్రమంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నాడు నాని. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఆరోన్ ఫించ్‌కు 'దసరా'లోని 'ధూమ్ ధామ్..' సిగ్నేచర్ స్టెప్‌ను నాని నేర్పించాడు. ఇద్దరూ కలసి ఆ స్టెప్ వేసేసరికి స్టేడియంలో ఈలలు మోగిపోయాయి. తెలుగు కామెంటరీ టీమ్తో మాట్లాడుతూ తన సినిమాల పేర్లు ఏ క్రికెటర్లకు బాగుంటాయి అనే విషయాన్ని సరదాగా చెప్పాడు నాని. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు 'జెంటిల్మెన్' టైటిల్ ఇచ్చాడు. కింగ్ విరాట్ కోహ్లికి 'గ్యాంగ్ లీడర్' టైటిల్ ఇచ్చిన నాని, హార్దిక్ పాండ్యకి 'పిల్ల జమిందార్' టైటిల్ బాగుంటుందన్నాడు. ఇక బాగా ఇష్టమైన క్రికెటర్ ఎవరు అనే ప్రశ్నకు... సచిన్ టెండూల్కర్ అని చెప్పాడు. సచిన్ ఆటకు తాను పెద్ద ఫ్యాన్ అని, అతను ఔట్ అయ్యాడు అనగానే టీవీలు ఆపేసేవాళ్లం అని చెప్పాడు.

# సచిన్ విజయ రహస్యం అదే..: సెహ్వాగ్



న్యూఢిల్లీ: భారత క్రికెట్ మారథాన్ కెరీర్‌లో అద్భుతమైన రికార్డులు సొంతం చేసుకొన్న ఏకైక ఆటగాడు సచిన్ టెండూల్కర్. మెక్‌గ్రాత్, ఆంబ్రోస్, షేన్‌వార్న్, ముత్తయ్య మురళీధరన్ వంటి ఆల్టైమ్ గ్రేట్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని రికార్డుల వరద పారించాడు. సచిన్ 25ఏళ్ల సుదీర్ఘ కెరీర్ కొనసాగడం వెనకున్న విజయ రహస్యాన్ని మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిమానులతో పంచుకున్నాడు. ఆటలో మెరుగుదల గురించి నిరంతరం ఆలోచించి.. ఆ దిశగా కృషి చేయ డమే సచిన్ను 1989-2013 వరకు మైదానంలో క్రికెట్ గాడ్గా నిలిపిందని అభిప్రాయపడ్డాడు. గంటల కొద్దీ సచిన్ ట్రెయినింగ్‌లో గడిపేవాడని.. అప్పట్లో కొత్తగా వచ్చిన విరాట్ కోహ్లీతో కూడా పోటీపడే వాడని వెల్లడించాడు. "సచిన్ మరికొన్నాళ్లు క్రికెట్ ఆడేవాడని ఎందుకనుకునేవారో తెలుసా..? తన బ్యాటింగ్‌ను లేదా ఆటతీరును మెరుగుపర్చుకోవడం గురించి ఆలోచించేవాడు. ఒక వేళ బ్యాటింగ్ విభాగంలో కొత్తగా మెరుగుపర్చుకొనేది ఏమీ లేకపోతే.. శతకాలను ద్విశతకాలుగా మార్చేందుకు అవసరమైన ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టేవాడు. 2000లో నా కెరీర్ ప్రారంభించాను. అప్పట్లో సచిన్ మా కంటే ఎక్కువగా ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టాడు. 2008 తర్వాత విరాట్ జట్టులోకి వచ్చాడు. సచిన్ అతడితో పోటీపడ్డాడు. అతడికంటే ఎక్కువగా ఫిట్‌నెస్‌పై దృష్టిసారించాడు" అని సెహ్వాగ్ ఓ యూట్యూబ్ ఛానల్‌తో మాట్లాడుతూ వ్యాఖ్యానించాడు. 2013లో అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికిన సచిన్.. గొప్ప రికార్డులు తన ఖాతాలో వేసుకొన్నాడు. వీటిల్లో అంతర్జాతీయ కెరీర్‌లో 100 శతకాల రికార్డు అపూర్వమైంది. ప్రపంచ క్రికెట్ చరిత్రలో మరే క్రీడాకారుడు ఇప్పటి వరకు దాని వద్దకు చేరలేదు. ఒక్క టెస్టు క్రికెట్లోనే 51 శతకాలు ఉన్నాయి. ఇక వన్డే చరిత్రలో తొలి ద్విశతకం సచిన్ పేరిటే ఉంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త జెర్సీ..



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ ఈరోజు కొత్త జెర్సీని విడుదల చేసింది. పదహారో సీజన్ ఐపీఎల్‌లో ఆ జట్టు ప్రకాశవంతమైన జెర్సీతో బరిలోకి దిగనుంది. ఢిల్లీ కొత్త జెర్సీ ప్రత్యేకత ఏంటంటే..? చేతులు, భుజాల మీద ప్రకాశవంతమైన ఎరుపు రంగు ఉంది. ముందు భాగంలో ఎరుపు బదులు నీలం రంగు ఉంది. సీజన్‌లో జెర్సీలో రెడ్‌కలర్ ఎక్కువగా ఉండేది. ఢిల్లీ యాజమాన్యం కొత్త జెర్సీ ఫొటోలను ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. 'కొత్త ఢిల్లీ..కొత్త జెర్సీ ఇదిగో. ఈ రోజు ఢిల్లీలో విడుదల చేశాం. ఈ కొత్త జెర్సీని అందరి కంటే ముందుగా సవేర అసోసియేషన్‌కు చెందిన పిల్లలు ధరించారు' అని క్యాప్షన్ రాసింది.

### వార్నర్ కెప్టెన్సీలో..

ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ నడిపించనున్నాడు. ఈమధ్యే ఢిల్లీ యాజమాన్యం వార్నర్‌ను కెప్టెన్‌గా, ఆల్రౌండర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఈ సీజన్‌లో ఆడడం లేదు. గత ఏడాది అతను కారు యాక్సిడెంట్లో గాయపడ్డాడు. ఐపీఎల్ పదహారో సీజన్ మార్చి 31న ప్రారంభం కానుంది. ఆ మరునాడే (ఏప్రిల్ 1న) లక్నో సూపర్ జెయింట్స్‌తో ఢిల్లీ తలపడనుంది. ఓపెనర్ పృథ్వీ షా, డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, మనీష్ పాండేతో బ్యాటింగ్ విభాగం బలంగా కనిపిస్తోంది. ఆల్రౌండర్లు అక్షర్ పటేల్, ఇషాంత్ శర్మ, నాగర్‌కోటి, ఎంగిడి, ముఖేశ్ కుమార్‌తో ఢిల్లీ బౌలింగ్ దళం పటిష్టంగా ఉంది.

# చిరంజీవికి నాకూ మధ్య ఎలాంటి విభేదాల్లేవు

## మోహన్‌బాబు



చిరంజీవితో తనకు ఎలాంటి విభేదాల్లేవని స్పష్టం చేశారు నటుడు మోహన్‌బాబు. వీలు కుదిరినప్పుడల్లా మేమిద్దరం మాట్లాడుకుంటూనే ఉంటామని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మోహన్‌బాబుని చిరంజీవితో నెలకొన్న వివాదాలపై స్పందించమని విలేకరి కోరగా.. ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వజ్రోత్సవాల్లో జరిగిన వివాదంపై స్పందిస్తూ.. "సోషల్ మీడియాలో ఇలాంటివి ఎన్నో వార్తలు వస్తుంటాయి. ఎప్పుడో జరిగిపోయిన దాని గురించి ఇప్పుడు ఎందుకు? ప్రస్తుతం మేము సంతోషంగా ఉన్నాం. కొన్ని సందర్భాల్లో అన్నదమ్ములు, స్నేహితులు, ఆత్మీయుల మధ్య చిన్న చిన్న మాటలు వస్తుంటాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు. కాబట్టి ఆ విషయం గురించి వద్దు మరేదైనా అడగండి" బదులిచ్చారు."మా' ఎన్నికల సమయంలో మీ ఇద్దరి మధ్య ప్రతికూల వాతావరణం నెలకొన్నట్లు అందరూ అనుకున్నారు?" అని విలేకరి ప్రశ్నించగా.. "ఆ బాధ ఇప్పటికీ నా మనసులో ఉంది. అలా ఎందుకు జరిగింది? అది తన తప్పా? నా తప్పా? అనేది ఇప్పుడు చర్చించాలనుకోవడం లేదు. మేమిద్దరం వందసార్లు ఎదురుపడ్డాం. మాట్లాడుకున్నాం. మా మధ్య ఏమీ లేదు. బయటవాళ్లు అనుకోవడం మాత్రమే" అని ఆయన వివరించారు. 'మా' ఎన్నికల్లో విజయం సాధించిన విష్ణు.. అద్భుతంగా పనిచేసి చెప్పిన పనులన్నీ పూర్తి చేశాడని.. ఒక్క బిల్డింగ్ మాత్రమే పెండింగ్ ఉందని అన్నారు. విష్ణు నటించిన 'జిన్నా' ఫెయిల్యూర్‌పై స్పందిస్తూ.. "జిన్నా' ఎందుకు విజయం సాధించలేకపోయిందనేది నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదు. అది మంచి సినిమా. ఓటీటీలో మంచి ఫలితాలు అందుకుంది" అని ఆయన తెలిపారు.


# మాస్ కా దాస్ కొత్త సినిమా స్టార్ట్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సొంత దర్శకత్వంలో తనే నటిస్తూ నిర్మిస్తున్న సినిమా 'దాస్ కా ధమ్కీ' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. మార్చి 22న ఉగాది పండగ రోజున ఆడియన్స్ ముందుకి రానున్న ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి యంగ్ టైగర్ ఎన్టీఆర్ గెస్టుగా రావడంతో అంచనాలు అమాంతం పెరిగాయి. 'దాస్ కా ధమ్కీ' సినిమాపై విశ్వక్ సేన్ ఫాన్స్ భారి అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టిన విశ్వక్ సేన్, ఎలాంటి హింట్ కూడా ఇవ్వకుండా తన కొత్త సినిమాని అనౌన్స్ చేశాడు. 'విశ్వక్ సేన్ 10' అనే వర్కింగ్ టైటిల్‌తో అనౌన్స్ అయిన ఈ మూవీని రామ్ తాళ్లూరి ప్రొడ్యూస్ చేస్తున్నాడు. రవితేజ ముళ్ళపూడి దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ సినిమా ఈరోజు అఫీషియల్‌గా అనౌన్స్ అయ్యింది. జెక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో 'హిట్ 2' ఫేమ్ 'మీనాక్షి చౌదరి' హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ అతి త్వరలోనే ప్రారంభం కాబోతుంది. పవన్ కళ్యాణ్, సురేందర్ రెడ్డి కాంబినేషన్ లో భారి బడ్జెట్ సినిమా చేస్తున్న బ్యానర్‌లో సినిమా చెయ్యడం విశ్వక్ సేన్‌కి కలిసొచ్చే విషయమే.

మనం సినిమా

## నాటు నాటు పాటకు జర్మన్ ఎంబసీ సిబ్బంది స్ట్రీట్ డ్యాన్స్




ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటు నాటు పాట ఇటీవల గెల్చుకున్న ఆస్కార్‌తో సరిహద్దులు, భాషలకు అతీతంగా ప్రజల్లోకి వెళుతోంది. కొన్నిరోజుల కిందట ఢిల్లీలో కొరియా దౌత్య సిబ్బంది నాటు నాటు పాటకు డ్యాన్స్ చేయడం తెలిసిందే. ఇప్పుడదే బాటలో జర్మనీ దౌత్య సిబ్బంది కూడా నాటు నాటు పాటకు స్ట్రీట్ డ్యాన్స్ చేశారు. ఈపాటలో జర్మన్ ఎంబసీ ఉద్యోగులతో కలిసి జర్మనీ రాయబారి కూడా కాలు కదపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోను భారత వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా పంచుకున్నారు. కొరియన్ ఎంబసీ తరహాలోనే జర్మనీ దౌత్య కార్యాలయ సిబ్బంది ఢిల్లీ చాందినీ చౌక్‌లో నాటు నాటు పాటకు స్టెప్పులేశారని ఆనంద్ మహీంద్రా వెల్లడించారు. చూస్తుంటే నాటు నాటు పాటకు ఎవరు బాగా డ్యాన్స్ చేస్తారో దౌత్య కార్యాలయాలు ఒలిం పిక్స్ తరహాలో పోటీ పడుతున్నట్టుంది అని చమత్కరించారు. మరి ఈ వరుసలో నెక ట్స్ డ్యాన్స్ చేసే ఎంబసీ ఏ దేశానిది? అంటూ ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు.

# సింగిల్‌గానే ఉండాలనుకుంటున్నా..




అక్కినేని నట వారసుడుగా అఖిల్ అనే సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చాడు అఖిల్ అక్కినేని. మొదటి సినిమా నుంచి నాలుగు సినిమా వరకు మనోడు ఆశించిన ఫలితాన్ని మాత్రం అనుకోలేకపోయాడు. ఇక మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రంతో ఒక మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఈ సినిమా తరువాత అఖిల్.. ఏజెంట్‌గా వస్తున్నాడు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ఈ చిత్రం ఏప్రిల్ 8 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక అఖిల్ సినిమాల విషయం పక్కన పెడితే.. అయ్యగారు ప్రస్తుతం సింగిల్‌గా ఉన్నాడు. గతంలో అఖిల్‌కు శ్రీయాభూపాల్‌కు నిశ్చితార్థం జరిగి.. పెళ్లి వరకు వెళ్లకుండానే ఆగిపోయిన విషయం తెల్సిందే. ఈ జంట ప్రేమించుకొని ఇరు కుటుంబాల అంగీకారంతోనే నిశ్చితార్థం చేసుకున్నారు. ఇంకొన్ని రోజుల్లో పెళ్లి ఉంది అనగా తాము విడిపోతున్నట్లు ప్రకటించారు. అప్పటినుంచి అఖిల్ సింగిల్‌గానే ఉంటున్నాడు. ఇక తాజాగా ఒక ఇంటర్వ్యూలో అఖిల్ తన ప్రేమ, పెళ్లి గురించి మాట్లాడాడు. నాకు ఇప్పట్లో పెళ్లి చేసుకొనే ఉద్దేశం లేదు. నా పెళ్లి గురించి ఎన్నో రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. కానీ, నేను సింగిల్ గానే ఉండాలనుకుంటున్నాను. మింగిల్ అయ్యే ఆలోచన కూడా నాకు లేదు. ఇప్పుడు నాకున్న లవ్ అంటే స్పోర్ట్స్ మాత్రమే. దాని ప్రేమలోనే ఉన్నాను అని చెప్పుకొచ్చాడు. దీంతో అదేంటీ బ్రో.. అంత మాట అనేశావ్.. ప్రేమ, పెళ్లి వద్దు అంటే ఎలా..? చెప్పు అంటూ అభిమానులు కామెం ట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం అఖిల్ ఫోకస్ అంతా కెరీర్ మీదనే ఉందని తెలుస్తోంది. మరి ఈసారి ఏజెంట్‌తో అయ్యగారు పాన్ ఇండియా హిట్ అందుకుంటాడో లేదో చూడాలి.

## ఆ దర్శకుడు నాపై లైంగిక దాడికి తెగబడ్డాడు: పాయల్ ఘోష్



ముంబయి: బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్‌పై మరోసారి సంచలన ఆరోపణలు చేసింది 'ఊసరవెల్లి' నటి పాయల్ ఘోష్. 'మీటూ' వేదికగా ఇప్పటికే పలుమార్లు ఆయనపై ఆరోపణలు చేసిన ఈ నటి.. తాజాగా మరోసారి షాకింగ్ కామెంట్స్ చేసింది. సినిమాలో ఛాన్స్ కోసం కలిసినప్పుడు అతడు తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆమె తెలిపింది. ఇలాంటి వాళ్లకు బాలీవుడ్‌లో ఇంకా పని దొరుకుతుండటం బాధాకరమంది. "గతంలో నేను దక్షిణాది చిత్రాల్లో నటించా. జాతీయ అవార్డులు పొందిన ఇద్దరు డైరెక్టర్స్ సినిమాల్లో పనిచేశా. ఆ ఇద్దరూ నాకెంతో గౌరవం ఇచ్చారు. ఇబ్బందిపెట్టేలా ఎప్పుడూ ప్రవర్తించలేదు. ఇక, బాలీవుడ్ విషయానికి వస్తే దర్శకుడు అనురాగ్ కశ్యప్‌తో నేను అస్సలు పనిచేయలేదు. కానీ, అతడు నాపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. మూడో మీటింగ్‌లోనే ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పుడు చెప్పండి దక్షిణాది గురించి నేను గొప్పగా ఎందుకు చెప్పకూడదు" అని పాయల్ ప్రశ్నించింది. అనంతరం ఆమె ఎన్టీఆర్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేస్తూ.. ఆయన ఎంతో మంచివాడని పేర్కొంది. ప్రస్తుతం ఈ ట్వీట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. అనురాగ్ కశ్యప్ మంచి వాడు కాదంటూ సుమారు మూడేళ్ల క్రితం పాయల్ మొదటిసారి ట్వీట్ చేసింది. ఆయన్ని తాను ఎంతో నమ్మానని.. సినిమాలో అవకాశం ఇస్తానని చెప్పి ఇంటికి పిలిచి.. తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఆమె వ్యాఖ్యలు చేసింది. గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలు బాలీవుడ్‌లో తీవ్ర చర్చకు దారి తీశాయి. మరోవైపు అనురాగ్ కశ్యప్‌పై తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని, ఈ కేసులో దర్యాప్తు జరుగుతుందని ఇంకా ఏమీ తేలలేదని.. ఇదంతా డబ్బుతో కూడుకున్న వ్యవహారమని ఆమె తెలిపింది.

# ఎన్టీఆర్‌తో సినిమా.. ప్రతిరోజూ దేవుడిని ప్రార్థించా: జాన్వీకపూర్



ఎన్టీఆర్‌ని తాను ఎంతగానో అభిమానిస్తున్నట్టు చెప్పారు నటి జాన్వీకపూర్. ఆయనతో పనిచేసే అవకాశం రావడం పట్ల ఆమె తాజాగా స్పందించారు. "ఎన్టీఆర్ అంటే నాకెంతో ఇష్టం. ఆయనతో పనిచేసే ఛాన్స్ వస్తే బాగుండని ఇప్పటికే ఎన్నోసార్లు ఇంటర్వ్యూల్లో చెప్పాను. ప్రతిరోజూ దేవుడిని కోరుకునేదాన్ని. ఫైనల్‌గా అది నిజమైంది. సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఎదురుచూస్తున్నా. సెట్‌లోకి అడుగుపెట్టేందుకు దర్శకుడికి రోజూ మెసేజ్‌లు పెడుతున్నా. ఇటీవలే మరోసారి 'ఆర్ఆర్ఆర్' చూశాను. ఆయన అందం, ఉత్సాహం.. మరో స్థాయిలో ఉంటాయి" అని జాన్వీ తెలిపారు. అనంతరం ఆమె తన కెరీర్ గురించి మా ట్లాడుతూ.. "సినీ పరిశ్రమకు చెందిన కుటుం బంలో పుట్టినందుకు ఆనందిస్తున్నా. కెరీర్ ఆరం భంలోనే నేను ఇంతటి గుర్తింపు పొందుతు న్నానంటే దానికి కారణం నా తల్లిదండ్రులే. అయితే, నేను ధరించే దుస్తులను కాకుండా నా వర్క్‌ని అందరూ గుర్తించాలని.. దాని గురించే మాట్లాడుకో వాలని ఆశిస్తున్నాను. అలాగే పబ్లిక్ లైఫ్‌లో ఉన్నందున విషయం ఏదైనా ప్రతి ఒక్కరూ మనల్ని వేలెత్తి చూపించేందుకు చూ స్తారు. గట్టిగా నవ్వితే తప్పంటారు. ఏమీ మాట్లా డకుండా వెళ్లిపోతే పొగరంటారు. కాబట్టి అభిప్రా యాలనేవి ఎప్పటికీ ఒకేలా ఉండవు. దాని గురిం చి ఆలోచించాల్సిన అవసరం లేదు. మన పని మనం చేసుకుంటూ వెళ్లడమే" అని వివరించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.